జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
NEWS IS RIGHT
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 258 | హైదరాబాద్, జులై 08 శుక్రవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00



## రైతు సంక్షేమం, అభివృద్ధిలో దేశానికి..
# ఆదర్శంగా తెలంగాణ..

హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తున్నది. న్యాయమైన ఉచిత విద్యుత్‌ను 24 గంటలపాటు వ్యవసాయానికి అందిస్తున్నది. బీడుబారిన వ్యవసాయకి భూమి ప్రభుత్వం కల్పించిన సాగునీటి సాగునీటి వసతితో సస్యశ్యామలంగా మారింది. వ్యవసాయ రంగంపై ఆధారపడి బతికే రైతుకు ఆర్థిక వెసులుబాటు కోసం, పంట అభివృద్ధికి పంట పెట్టుబడి సాయాన్ని ప్రభుత్వం అందజేస్తున్నది. అనేక నూతన వ్యవసాయ పద్ధతులు, విప్లవాత్మక సంస్కరణలు చేపట్టి వ్యవసాయంలో అధిక దిగుబడికి తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఉద్యమ సమయంలో ఊరు, వాడ, పల్లె, పట్నం, జిల్లాల్లో విస్తృతంగా పర్యటించిన సీఎం కేసీఆర్ రైతుల సమస్యలను స్వయంగా చూసి రైతుల బాధలు ఆకళింపు చేసుకున్నారు. 2014 జూన్‌లో ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వ సారధిగా అభివృద్ధి, సంక్షేమంపై ఉన్న అవగాహనతో సమగ్ర ప్రణాళిక రూపొందించి దశల వారీగా ఒక్కొక్క సమస్యను పరిష్కరించడానికి శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగానే రైతులు, వ్యవసాయ రంగం సమస్యలపై దృష్టి సారించారు. దేశానికే వెన్నెముక అయిన రైతన్నకు అండగా నిలువాలని ముందుగానే వ్యూహాన్ని రూపొందించారు. వ్యవసాయాన్ని అభివృద్ధి చేసి రాష్ట్రాన్ని అన్నపూర్ణ రాష్ట్రంగా తీర్చిదిద్దాలని తలపెట్టారు. మొదటి ప్రభుత్వ హయాంలోనే రైతులను ఆర్థికంగా ఆదుకోవడానికి 41.46 లక్షల మంది రైతులకు చెందిన 22వేల కోట్ల వ్యవసాయ రుణాలను ప్రభుత్వం మాఫీ చేసింది. గతంలోని నీటి పన్ను బకాయిలను రద్దు చేయడమే కాకుండా సాగునీటి పన్నును శాశ్వతంగా రద్దు చేసిన ఘనత దేశంలో తెలంగాణ రాష్ట్రానికే దక్కింది. రాష్ట్రంలో ప్రభుత్వం వ్యవసాయానికి పెట్టపీట వేసింది. కోటి ఎకరాలకుపైగా సాగు నీరిచ్చినది. తెలంగాణ సాగు విస్తీర్ణాన్ని 2 కోట్ల 16 లక్షల ఎకరాలకు పెంచారు. (మిగతా 2లో..)

# హైదరాబాద్‌లో ఏరోస్పేస్ యూనివర్సిటీ ఏర్పాటుకు యత్నాలు: కేటీఆర్




హైదరాబాద్,ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో మరిన్ని ఏరోస్పేస్, డిఫెన్స్ పార్కులతో పాటు పరిశ్రమ వర్గాలతో కలిసి ఏరోస్పేస్ యూనివర్సిటీని ఏర్పాటు చేసే ప్రయత్నాల్లో ఉన్నట్లు మంత్రి కేటీఆర్ వెల్లడించారు. ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్లను తయారు చేసే 'శాఫ్రాన్' సంస్థకు చెందిన ఏరోస్పేస్ ఫ్యాక్టరీని శంషాబాద్‌లో మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. కార్యక్రమంలో మంత్రి పువ్వాడ అజరు, కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గన్నారు. శాఫ్రాన్ గ్రూప్ ఆధ్వర్యంలో మూడో అతిపెద్ద అంతర్జాతీయ స్థాయి ఫెసిలిటీ సెంటర్‌ను తెలంగాణలో ప్రారంభించడం సంతోషకరమని మంత్రి కేటీఆర్ తెలిపారు. ఈ ప్రాజెక్టుకు జాతీయంగా ఎంతో ప్రాధాన్యం ఉందన్నారు. హైదరాబాద్ దేశంలో ఉత్తమ ఏరోస్పేస్ వ్యాలీగా మారుతోందని చెప్పారు. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సెంటర్ రూపంలో శాఫ్రాన్ నుంచి నాలుగో పెట్టుబడి కూడా రానుందని చెప్పారు. రాష్ట్రంలో టీఎస్ ఐపాస్ రూపంలో అద్భుత విధానంతో పాటు మెగా ప్రాజెక్టులకు చాలా ప్రోత్సాహకాలు కల్పిస్తున్నట్లు మంత్రి వివరించారు. హైదరాబాద్, ఢిల్లీ, ప్యారిస్‌లో 35 సమావేశాలు.. 400కు పైగా మెయిల్స్, నాలుగేళ్ల నిరంతర శ్రమ కారణంగానే శాఫ్రాన్ సంస్థ తెలంగాణలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చినట్లు తెలిపారు. హైదరాబాద్‌లో ఏరోస్పేస్, ఏవియేషన్ ఎకోసిస్టం రోజురోజుకూ వఅద్ధి చెందుతోందన్నారు. కేంద్ర పౌరవిమానయాన శాఖ నుంచి నిరంతరం అవార్డులు పొందుతోందని తెలిపారు. జీఎంఆర్ చేపట్టిన టెర్మినల్ విస్తరణ డిసెంబర్ నెలాఖరు నాటికి పూర్తవుతుందని భావిస్తున్నట్లు చెప్పారు. పెరుగుతున్న ఎయిర్ ట్రాఫిక్‌కు అనుగుణంగా మరిన్ని టెర్మినల్స్ కూడా అవసరం అవుతాయని కేటీఆర్ అంచనా వేశారు. హైదరాబాద్ నుంచి యూరోప్, యూఎస్‌కు మరిన్ని డైరెక్ట్ ఫ్లైట్స్ నడుపుతామన్న హామీ నెరవేర్చాలని కేంద్ర పౌరవిమానయాన శాఖను కేటీఆర్ కోరారు.

# తెలంగాణలో రియల్ జోష్..
## వ్యవసాయేతర రిజిస్ట్రేషన్లలో టాప్




హైదరాబాద్,ప్రజాపాలన ప్రతినిధి:: రియల్ ఆదాయ వృద్ధిలో తెలంగాణ నెంబర్ 1గా నిలుస్తోంది. స్టాంపులు–రిజిస్ట్రేషన్ల ఆదాయంలో దేశంలోనే తొలి స్థానంలో తెలంగాణ చోటు సాధించింది. ఇండ్ల విక్రయాల్లో హైదరాబాద్ 23శాతం వృద్ధిరేటుతో తొమ్మిదేళ్ల గరిష్టానికి చేరింది. ఈ ఏడాది జనవరినుంచి జూన్ వరకు ఇండ్ల ధరలు 9శాతం గరిష్టానికి చేరినప్పటికీ హైదరాబాద్ అద్భుత పురోగతిని సొంత చేసుకున్నది. ఈ ఏడాది ఏప్రిల్ 1నుంచి వ్యవసాయేతర రిజిస్ట్రేషన్లు 337817 జరిగి, రూ. 3011 కోట్ల రాబడి సమకూరింది. ఇక వ్యవసాయ రిజిస్ట్రేషన్లు కూడా లక్షలకుపైగా జరిగి రూ. 600కోట్ల రాబడి ఖజానాకు చేరిందని లెక్కలున్నాయి. తెలంగాణలో 2021తో పోలిస్తే2022లో స్టాంపు డ్యూటీలు, రిజిస్ట్రేషన్ల చార్జీల వసూళ్లలో 136 శాతం వృద్ధి రేటుతో దూసుకుపోయింది. జాతీయ సఘటుకంటే తెలంగాణ వృద్ధి సఘటు నాలుగు రెట్లు ఎక్కువగా రికార్డయింది. దేశంలోని 27రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో 2021లో కూ. 1,27,754కోట్ల స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషరన్ చార్జీల రుసుముల ఆదాయం 2022లో 84శాతం వృద్ధితో రూ. 1,71,150 కోట్లకు పెరిగింది. ఇందులో తెలంగాణ 136శాతం వృద్ధిరేటుతో తొలి స్థానం కైవసం చేసుకుంది. 2021లో రూ. 5243కోట్ల రాబడినుంచి 2022లో రూ. 12,372కోట్లకు ఎదిగింది. గతేడాదితో పోలిస్తే హైదరాబాద్‌లో ప్రాపర్టీ రిజిస్ట్రేషన్లు 152శాతం పెరిగాయి. మే నెలలో 6301గా నమోదుకాగా, ఏప్రిల్‌కంటే 17.6శాతం పెరుగుదల సొంతమైంది. జూన్‌లో కూడా అద్భుత వృద్ధి దిశగా సాగుతున్నది. గడచిన రెండేళ్లుగా రాష్ట్రంలో వ్యవసాయ భూములకు కూడా విపరీతంగా డిమాండ్ పెరుగుతున్నది. మౌలిక వసతుల కల్పనలో రికార్డు అభివృద్ధితో హైదరాబాద్‌తోపాటు ద్వితీయ శ్రేణి నగరాలు, జిల్లా కేంద్రాలు, పట్టణాలు, మున్సిపాలిటీలలో రియల్ రంగంలోకి లక్షల కోట్లు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ రంగంలో హైదరాబాద్ చుట్టూ నలువైపులా మల్టి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు, విద్యాసంస్థలు, ఐటీ హబ్‌లు, ఆకాశహర్మ్యాలు, అంతర్జాతీయ ఐటీ సెంటర్లు, (మిగతా 2లో..)

## కూకట్‌పల్లి జేఎన్టీయూలో ఉద్రిక్తత



కూకట్‌పల్లి , ప్రజాపాలన ప్రతినిధి: కూకట్‌పల్లి జేఎన్టీయూలో విద్యార్థి సంఘాల మధ్య జరిగిన గొడవ ఉద్రిక్తతకు దారితీసింది. గత రాత్రి మెటలర్జీ ఇంజినీరింగ్ ఫైనలియర్ విద్యార్థి పై ఏబీవీపీ విద్యార్థి సంఘ నాయకులు దాడికి పాల్పడ్డారంటూ మిగితా సంఘాలు జేఎన్టీయూ జేఏసీగా ఏర్పడి గురువారం ఆందోళనకు దిగాయి. ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశాయి. దీనిపై వీసీకి కూడా ఫిర్యాదు చేయబోతున్న జేఎన్టీయూ జేఏసీ విద్యార్థులకు.. ఏబీవీపీ నాయకులకు మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో జేఎన్టీయూ జేఏసీ, ఏబీవీపీ విద్యార్థుల మధ్య ఘర్షణ తీవ్రమయ్యే పరిస్థితులు కనిపించాయి. పలువురు ఏబీవీపీ విద్యార్థులు వీసీ భవనంలోకి చొచ్చుకు వెళ్లి ఎస్టాబ్లిష్మెంట్ సెక్షన్ ను ధ్వంసం చేశారు. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.

## పాలకులు విద్యను వ్యాపారంగా మారుస్తున్నారు



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ వచ్చిన తర్వాత విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యం అయ్యిందని ప్రొఫెసర్ హర గోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. భూస్వామ్య భావజాలంతోనే సీఎం కేసీఆర్ విద్యారంగాన్ని పట్టించుకోవడం లేదన్నారు. పేద పిల్లలు చదువుకునే విద్యాసంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. 50 ఏండ్ల తర్వాత తెలంగాణ చరిత్ర చూస్తే...విద్యా రంగానికి తీవ్ర అన్యాయం చేసిన పార్టీ గా టీఆర్ఎస్ పేరు నిలిచిపోతుందన్నారు. (మిగతా 2లో..)

# బ్రిటన్ ప్రధాని రేసులో రిషి సునాక్..!

అందరూ అనుకున్నట్లే జరిగిందే. బోరిస్ జాన్సన్ బ్రిటన్ ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేశారు. దీంతో ఇప్పుడు కొత్త ప్రధాని ఎవరు..? అనే చర్చ జోరుగా సాగుతోంది. అయితే.. తెరపైకి చాలామంది పేర్లు వస్తున్నాయి. ప్రధాని రేసులో ఆర్థికశాఖ మాజీ మంత్రి రిషి సునాక్ పేరు గట్టిగా వినిపిస్తోంది. ఈయన భారత సంతతి వ్యక్తి. వరుస వివాదాలు, సొంత పార్టీ నేతల నుంచి విమర్శలు రావడం, మంత్రుల రాజీనామా చేయడంతో బ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్ రాజీనామా చేశారు. దీంతో తదుపరి ప్రధాని ఎవరా అన్న చర్చ ఆసక్తికరంగా మారింది. ఈ రేసులో ఆర్థికశాఖ మాజీ మంత్రి రిషి సునాక్ పేరు వినిపిస్తోంది. ఒకవేళ అదే జరిగితే బ్రిటన్ ప్రధాని బాధ్యతలు చేపట్టే తొలి భారత సంతతి వ్యక్తిగా అరుదైన ఘనత సాధించే అవకాశముంది.

**రిషి సునాక్ పూర్వీకులది పంజాబ్**

రిషి సునాక్ 1980 మే 12న ఇంగ్లాండ్‌లోని సౌథాంప్టన్‌లో జన్మించారు. ఆయన పూర్వీకులు పంజాబ్‌కు చెందిన వారు. ముందుగా తూర్పు ఆఫ్రికాకు వలస వెళ్లి.. అక్కడి నుంచి పిల్లలతో సహా యూకేకు వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. సునాక్ తండ్రి యశ్వీర్ కెన్యాలో, తల్లి ఉష టాంజానియాలో జన్మించారు. వీరి కుటుంబాలు బ్రిటన్‌కు వలసవెళ్లాక వివాహం చేసుకున్నారు. స్టాన్‌ఫోర్డ్



యూనివర్సిటీ నుంచి ఎంబీఏ చేసిన రిషి సునాక్ .. మొదట్లో కొన్ని సంస్థల్లో ఉద్యోగం చేశారు. కాలిఫోర్నియాలో చదువుతున్న రోజుల్లో ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి కుమార్తె అక్షతాతో పరిచయం ప్రేమగా

మనువాద రాజకీయ పార్టీలు
ఇచ్చిన ఎజెండా మీద
మన అభిప్రాయాలు తెలిపితే
భిన్నాభిప్రాయాలు వస్తాయి
మన అభివృద్ధి, మన ఐక్యత శూన్యం.
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు ఇచ్చిన
కాన్స్టిట్యూషన్ మీద మాట్లాడితే..
బహుజన అభివృద్ధి దేశాభివృద్ధితో పాటు
బహుజన రాజ్యాధికారం వస్తది.
పూలే అంబేడ్కర్
రాజ్యాధికార సమితి
(PARS)

## గ్రామ సర్పంచులకు డిజిటల్ కి అందజేత



పాలేరు జూలై 7 ప్రజాపాలన ప్రతినిధి: సర్పంచ్కు డిజిటల్ కీని అందిస్తున్న డీపీఓ హరిప్రసాద్.పంచాయతీ సర్పంచ్లకు డిజిటల్ కీ లుకేంద్ర ప్రభుత్వం అందించే నిధులనునేరుగా పంచాయతీ ఖాతాలో జమచేసేందుకు అవసరమైన డిజిటల్ కీ నిసర్పంచ్లకు అందించారు.నేలకొండపల్లి మండలంలోని 32పంచాయతీ సర్పంచ్లకు గురువారం అందించారు. ఈ సందర్భంగా ఆయనఖాతాలోకి జమ చేయనున్నట్లుతెలిపారు. దీని వలన పాలకవర్గాలు చేసిన అభివృద్ధి పనులకుసంబంధించిన బిల్లులను డ్రాచేసుకోవచ్చునని తెలిపారు. ఫ్రీజింగ్లాంటి సమస్యలు లేకుండాపంచాయతీలు మార్చుకోవచ్చుననితెలిపారు. సర్పంచ్, ఉప సర్పంచ్లకు డిజిటల్ కీ అందించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ల సంఘంమండల అధ్యక్షుడు గండు సతీష్,ఉపాధ్యాక్షురాలు పెంటమళ్ల పుల్లమ్మ,వల్లాల రాధాకృష్ణ, అనగాని అనిత, తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి: ఎస్ఐ సతీష్ కుమార్



మధిర జులై 7 ప్రజా పాలన ప్రతినిధివిద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని మధిర టౌన్ ఎస్ఐ సతీష్ కుమార్ సూచించారు. గురువారం జడ్పీహెచ్ఎస్ మడుపల్లిలో 250 మంది విద్యార్థులకు సివిఆర్ చిట్స్ అధినేత చెరుకూరు వెంకటేశ్వరావు సుమారు 40వేల రూపాయలతో అందించిన నోటు పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. అనంతరం హెచ్ఎం కే పద్మావతి అధ్యక్షులు జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి క్రమశిక్షణగా ఉండాలని సూచించారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు వితరణగా అందించిన చెరుకూరు వెంకటేశ్వరావును ఆయన అభినందించారు. అదేవిధంగా భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకట రెడ్డి విద్యార్థులకు పెన్నులు బహుకరణ చేశారు. ఈకార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ వేల్పుల రాజేశ్వరి మాజీ సర్పంచ్ వేల్పుల బుజ్జి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంట్లో ఆడపిల్ల ఉండడం అదృష్టం

**పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి**



వికారాబాద్ బ్యూరో జూలై 07 ప్రజా పాలన : ఇంట్లో ఆడపిల్ల ఉండడం అదృష్టం అని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి కొనియాడారు. గురువారం జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ కాలనీ వాస్తవ్యులు వేణు కూతురు కుమారి సింధు ఎంపిసి మొదటి సంవత్సరంలో జిల్లాలో మొదటి స్థానంలో, అదేవిదంగా రాష్ట్రంలో రెండవ స్థానంలో ఉత్తీర్ణత సాధించినందుకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ద సుధాకర్ రెడ్డి తన నివాసంలో సింధూని మరియు వేణును సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని తల్లితండ్రులు గర్వపడేలా పేరు ప్రఖ్యాతలు సాధించేలా ముందుకు సాగాలని హితవు పలికారు.

## వైరా నూతన ఏ సి పి గా ఎం ఏ రెహ్మాన్



బోనకల్, జులై 8 ప్రజా పాలన ప్రతినిధి: వైరా నూతన ఏ సి పి గా ఎం ఏ రెహ్మాన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు గురువారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ విష్ణు వారియర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. నూతన ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన ఎంఏ రెహమాన్ సూ ర్యాపేట డి ఎస్ పి, డి సి ఆర్ బి ఫంక్షనల్ వర్టికల్ అధికారిగా పనిచేస్తూ వైరా ఏ సి పి గా బదిలీ పై వచ్చారు. ఇప్పటి వరకు ఏ సి పి గా పనిచేసిన కె సత్యనారాయణ ను హైదరాబాద్ డిపార్ట్మెంట్ ప్రధాన కార్యాలయానికి ఎటాచ్ చేశారు. ఆయనది బదిలీ కానందున వైరా కు స్నేహా మోహ్రా,(ఐ పి ఎస్) సాధన రష్మి పెరుమాళ్(ఐ పి యస్ ) ట్రైనీ ఏ సి పి లు గా బాధ్యతలు నిర్వహించారు. ఇప్పుడు కె సత్యనారాయణ ను పూర్తిగా హైదరాబాద్ డిపార్ట్మెంట్ ప్రధాన కార్యాలయానికి ఎటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఆదర్శంగా తెలంగాణ..

**(మొదటి పేజీ తరువాయి)**

ఆధునిక సేద్య పద్ధతులు, నాణ్యమైన విత్తనాలు, సకాలంలో ఎరువులను అందుబాటులో ఉంచడంవల్ల పంట ఉత్పత్తి, ఉత్పదకథను అనేక రెట్లు పెంచింది. రైతు సంక్షేమంలో భాగంగా 27 లక్షల వ్యవసాయ మోటార్లకు 24 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నది. దీనికిగానూ సంవత్సరానికి రూ.10వేల కోట్లు ఖర్చు చేస్తున్నది. విద్యుత్ సరఫరా వ్యవస్థను పటిష్టపర్చేందుకు ప్రభుత్వం 36,179 కోట్లు ఖర్చు చేసింది. దేశంలో వినూత్న ఒరవడితో రైతుబంధు పథకం ప్రవేశపెట్టి పంట పెట్టుబడి సాయం చేస్తుంది. రైతులకు సాలీన ఎకరానికి సంవత్సరానికి రూ.10వేల పంట పెట్టుబడి సాయంగా అందజేస్తున్నది. రైతుబంధు కింద తొమ్మిది సీజన్లలో 65 లక్షల మంది రైతులకు రూ.57,956 కోట్లను ప్రభుత్వం అందజేసింది.

# సిపిఐ మండల, 15వ మహాసభ జయప్రదం చేయండి

**సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనంద్ రావు, సమితి సభ్యులు తూము రోషన్ కుమార్**

బోనకల్, జులై 8 ప్రజా పాలన ప్రతినిధి: 96 వసంతాలు పూర్తి చేసుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ మండల 15వ మహాసభ చింతపట్ల గోపయ్య నగర్ (రాపల్లి గ్రామం) లో జూలై 9న జరుగే సిపిఐ మండల మహాసభను విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్ పిలుపునిచ్చారు . మండలంలోని ముష్టికుంట్ల రాయన్నపేట గ్రామ శాఖల మహాసభలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా గల మెత్తిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర



పోషించిన గ్రామం ఈ రాపల్లి ఒకటని వుగు, కమ్యూనిస్టు ఉద్యమానికి మొదటి నుండి బాసటగా నిలిచిన ప్రాంతం, కమ్యూనిస్టు యోధులు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య, కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు లాంటి మహానీయులు నడయాడిన ప్రాంతమని, ఎన్నో ఉద్యమాలకు కేంద్రమైన ఈ గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన భూ పోరాటాలు సర్వే నెంబర్ 144, 440లలో ఎందరో పేద ప్రజలకు భూమిని పంచి పెట్టడం జరిగిందన్నారు. ప్రస్తుత పాలకులు ప్రజా సంక్షేమం కోసం కాకుండా కార్పొరేటర్ సంస్థల కోసం పనిచేస్తున్నారన్నది అక్షర సత్యమన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలైన విమానయానం, రైల్వేలు, నౌకాశ్రయాలు చివరకు రోడ్ల తో సహా కార్పొరేట్ శక్తులకు అమ్మేస్తున్నారని విమర్శించారు. పేదల సంక్షేమం కోసం పాటుపడతానని అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ పేదల గురించి ఒక నిమిషం కూడా ఆలోచించకుండా అనునిత్యం కార్పొరేట్ సంస్థల మెప్పు కోసం పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని సంక్షోభాన్ని ప్రజలకు తెలియకుండా ఉండడానికి మతం పేరుతో విద్వేషాలు రెచ్చగొడుతున్నారని, రాష్ట్రంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన కెసిఆర్ 2018 లో ఇచ్చిన ఎన్నికల హామీలను ఇంతవరకు నెరవేర్చలేదని పేర్కొన్నారు. . దేశంలో, రాష్ట్రంలో పేదరికం, నిరుద్యోగం నానాటికీ పెరిగిపోతున్నాయని, ఈ తరుణంలోనే దేశానికి కమ్యూనిస్టుల అవసరం ఉన్నదని , భారత కమ్యూనిస్టు పార్టీ 15వ మండల మహాసభను జూలై 9న శనివారం రోజున చింతపట్ల గోపయ్య ప్రాంగణం (రాపల్లి)లో నిర్వహిస్తున్నామన్నారు. ఈ మండల మహాసభలో రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మండల సహాయ కార్యదర్శి జక్కుల రామారావు, సిపిఐ సీనియర్ నాయకులు జక్కా నాగ భూషణం, ఆకెన పవన్, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, సుశీల పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో లోక్ జనశక్తి పోటీ

హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలోని అన్ని స్థానాల్లో పోటీ చేసేందుకు నాయకులు ఉత్సాహం చూపిస్తున్నారని కేంద్ర మంత్రి పశు పతి కుమార్ పారస్ నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్ జనశక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఇనుగాల భీమారావు ప్రకటించారు. ఇప్పటివరకు 27 స్థానాలకు నాయకులు ఆసక్తి చూపినట్టు వెల్లడించారు. ఆ పార్టీ బీహార్ రాష్ట్ర అధ్యక్షుడు, పార్లమెంట్ సభ్యుడు ప్రిన్స్ రాజ్ , ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయుడుకు , న్యాయవాది మద్దెల ప్రశాంత్ ల జన్మదినం సందర్భంగా హైదరాబాద్ లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు . పార్టీ ఆరాష్ట్ర ఉపాధ్యక్షుడు పెండ్యాల నర్సింగరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భీమారావు మాట్లాడుతూ తెలంగాణలో పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే కొన్నిచోట్ల అసెంబ్లీ ఇంచార్జీలుగా నాయకులను నియమించామని, వారి పనితీరును బట్టి వచ్చే ఎన్నికల్లో వారినే అభ్యర్థులుగా నియమించే అవకాశం ఉంటుందన్నారు. వివిధ పార్టీలనుండి, పలు సంఘాలనుండి లోక్ జనశక్తిలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని, అయితే వారంతా ఎన్నికల్లో పోటీ చేసేందుకే వస్తున్నారని, వారి తీరుతెన్నులు పరిశీలించి అసెంబ్లీ ఇంచార్జులుగా ప్రకటిస్తామన్నారు. రిటైర్డ్ డీస్పీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై మధుసూదన్ రావు, మద్దెల ప్రశాంత్ లు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నట్టు చెప్పారు. నాయకులు రాయపాటి రవి, అనూజ్, నర్సింహా మణెమ్మ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.




## సొంత గ్రామానికి 90 లక్షలు ఇచ్చిన వినాయక్ రెడ్డి

**ఎంపీ కోట నుండి గడ్డమల్లయ్యగూడ అభివృద్ధి కోసం 20 లక్షల నిధులు మంజూరు చేస్త :కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**



ఇబ్రహీంపట్నం జూలై 7 ప్రజాపాలన ప్రతినిధి :రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండల పరిధిలోని గడ్డమల్లయ్య గూడా గ్రామంలో స్థానిక పార్లమెంటు సభ్యులు ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి,కొత్త కురుమ శివకుమార్ , గడ్డమల్లయ్యగూడ సర్పంచ్ అచ్చన జంగయ్య ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి వివిధ అభివృద్ధి పనులను సమీక్షించారు. అనంతరం పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గ్రామానికి చెందిన వినాయక్ రెడ్డి జీవితంలో ఎంత ఉన్నత స్థితికి ఎదిగిన తన సొంత గ్రామాన్ని మరిచిపోకుండా 90 లక్షల రూపాయలు సొంత నిధులతో గ్రామంలో అనేక మౌలిక వసతుల కోసం అభివృద్ధి, ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి,సిసి రోడ్లు , చుట్టుపక్కల గ్రామంలో కూడా వాటర్ ప్లాంట్లు నేల్కొల్పడం నిజంగా చాలా అభినందనీయమైనటువంటి విషయమని,ఇంకా తాను తన చిన్ననాటి క్లాస్మేట్ అయినందుకు గర్వకారణంగా ఉందన్నారు. అనంతరం వినాయక్ రెడ్డిని ఘనంగా సత్కరించారు.విద్యా సంవత్సరం మొదలై మూడు నెలలు కావస్తున్న విద్యార్థులకు కనీస వసతులు అయిన పుస్తకాలు డ్రెస్సులు ప్రభుత్వం అందించకపోవడం చాలా బాధాకరమని,తన సొంత నిధులతో సుమారు 130 మంది విద్యార్థులకు రెండు జతల డ్రెస్సులు,షూస్ పుస్తకాలు,కొనిస్తానని హామీ ఇచ్చారు. నియోజవర్గంలోని అనేక అభివృద్ధి పనులకు తన చేయూతనిస్తున్న మర్రి నిరంజన్ రెడ్డిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొప్పు సుకన్య భాష,ఎంపీడీవో విజయలక్ష్మి, అధికారులు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెన్నార్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అవగాహన కల్పించిన అంగన్వాడీ టీచర్లు



తల్లాడ, జులై 7 (ప్రజాపాలన న్యూస్ ): తల్లాడ మండలంలోని మల్లవరం రైతు వేదిక ప్రాంగణంలో కల్లూరు ప్రాజెక్ట మండల అన్నారుగూడెం తల్లాడ పరిధిలోగల అంగన్వాడీ ఉపాధ్యాయులకు ఖమ్మం మహిళా ప్రాంగణంలో నిపుణులచే నూతన వరవడి గూర్చి , తర్ఫీదు పొందిన ఉపాధ్యాయులు.అనంతరం కల్లూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి కృష్ణ కుమారీ అదేశాను సారం రెండు రోజుల పాటు ఇశ్నపల్లి సైదమ్మ , కామేశ్వరీపలు ప్రదర్శనలు ప్రదర్శిస్తూ నేర్చుకున్న పాఠాలు విశధీకరిస్తూ అవగాహన కల్పించి పూర్తీ వివరాలు అందించారు.ఈ కార్యక్రమంలో సీడీపీఓ కృష్ణ కుమారి, సూపర్ వైజర్ హానీ బునిషా బేగం, పోషణ ట్రెకర్ సిబ్బంది, హరీష్, ఉపాధ్యాయిణిలు పాల్గొన్నారు.

## బ్రిటన్ ప్రధాని రేసులో రిషి సునాక్..!

**(మొదటి పేజీ తరువాయి)**

మారి పెద్దల అంగీకారంతో పెళ్లి చేసుకున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు.

**పరిపాలనలో 'రైజింగ్ స్టార్' మినిస్టర్గా గుర్తింపు**

చదువుకునే రోజుల్లో కన్జర్వేటివ్ పార్టీలో కొంతకాలం రిషి సునాక్ ఇంటర్న్ షిప్ చేశారు. ఆ తర్వాత 2014లో రాజకీయాల్లోకి వచ్చారు. 2015లో జరిగిన సాధారణ ఎన్నికల్లో రిచ్మాండ్ నుంచి రిషి సునాక్ ఎంపీగా గెలిచారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో కూడా మళ్లీ విజయం సాధించారు. 2019లో జరిగిన కన్జర్వేటివ్ పార్టీ నాయకత్వ ఎన్నికల్లో రిషి.. బోరిస్ జాన్సన్కు మద్దతు ఇచ్చారు. దీంతో బోరిస్ ప్రధానిగా ఎన్నికైన తర్వాత రిషికి ఆర్థిక శాఖలో చీఫ్ సెక్రటరీగా కీలక బాధ్యతలు అప్పగించారు. బోరిస్ జాన్సన్కు అత్యంత నమ్మకస్తుడిగా సునాక్కు పేరుంది. తన వ్యక్తిత్వం, దూకుడు శైలితో 'రైజింగ్ స్టార్' మినిస్టర్గా గుర్తింపు తెచ్చుకున్నారు. 2020 ఫిబ్రవరిలో ఛాన్సలర్గా పదోన్నతి కల్పించారు. అదే ఏడాది మార్చిలో రిషి సునాక్ పార్లమెంట్లో తన తొలి బడ్జెట్ను ప్రవేశపెట్టారు. హిందువు అయినా సునాక్.. పార్లమెంట్లో ఎంపీగా భగవద్గీతపై ప్రమాణం చేశారు.

## పాలకులు విద్యను వ్యాపారంగా మారుస్తున్నారు

**(మొదటి పేజీ తరువాయి)**

ఢిల్లీ వెళ్లిన ముఖ్య మంత్రి కేసీఆర్ అక్కడి స్కూల్స్ ని చూసి వచ్చారే తప్ప ఇక్కడ చేసింది ఏమీ లేదన్నారు. యాదగిరిగుట్ట కు కోట్ల రూపాయలు కేటాయించిన కేసీఆర్.. ప్రభుత్వ పాఠశాలలకు ఎందుకు నిధులు ఇవ్వడం లేదని నిలదీశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యా అందిస్తే దేశ జీడీపీ కూడా పెరుగుతుందన్నారు. విద్యను వ్యాపారంగా చేసిన పాలకులు ఏం సాధించారని హరగోపాల్ ప్రశ్నించారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇందిరాపార్క్ వద్ద ఉపాధ్యాయుల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల మహాధర్నాలో హరగోపాల్ పాల్గొన్నారు.

## తెలంగాణలో రియల్ జోష్..

**(మొదటి పేజీ తరువాయి)**

ఇంజనీరింగ్ కాలేజీలు, యూనివర్సిటీలు, సూపర్ మార్కెట్లు, మాల్స్, మల్టి%ఐ% ప్లెక్సులు ఇలా శివారు ప్రాంతాలను చుట్టేస్తున్నాయి. ఇక ప్రైవేటు రంగంలో నగరంలోనే కాకుండా చుట్టూ శివార్లలో మౌలిక వసతులు మెరుగుపడి, సోషల్ ఇన్ఫ్రా అందుబాటులోకి రావడంతో రియల్ రంగానికి మంచి జరుగుతున్నది. దేశంలోని ఇతర నగరాలకంటే హైదరాబాద్, దాని చుట్టు పక్కలి ప్రాంతాలు కేరాఫ్గా మారాయి. ఇక నగరంలో భూములు అందుబాటులో లేకపోవడంతో నిర్మాణదారులు ఎక్కువగా శివార్లవైపు దృష్టిసారించారు. ఎకరాల విస్తీర్ణాల్లో గేటెడ్ కమ్యూనిటీలు ఎక్కువగా చేపడుతున్నారు. ఔటర్ చుట్టూ, ఔటర్ వెలుపల రియల్ రంగం విస్తరింగా, అన్ని జిల్లా కేంద్రాల్లో ఊహించని స్థాయికి చేరింది. కొత్త కలెక్టరేట్లతో జిల్లా కేంద్రాల్లో ఎటు చూసినా రియల్ వెంచర్లే దర్శనమిస్తున్నాయి.

## టిఆర్ఎస్వి జిల్లా నాయకుడు పార్వతి అశోక్ జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన జెడ్పి చైర్ పర్సన్ కోవ లక్ష్మి**



ఆసిఫాబాద్ జిల్లా 07(ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లా జెడ్పీ కార్యాలయంలో గురువారం జెడ్పి చైర్ పర్సన్ కోవా లక్ష్మీ సమక్షంలో టిఆర్ఎస్వి జిల్లా నాయకుడు పార్వతి అశోక్ జన్మదిన సందర్భంగా జెడ్పి చైర్ పర్సన్ కో లక్ష్మి కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అశోక్ తెలంగాణ రాష్ట్ర సాధన లో విద్యార్థి విభాగం తరపున కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. తెరాస పార్టీ కొరకు ఎల్లవేళల అహర్నిశలు కష్ట పడే వ్యక్తిత్వం ఉన్న వారని తెలిపారు. రాబోయే రోజులలో ఉన్నత స్థాయిలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెబ్బెన మండలం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి యువజన సంఘాల నాయకులపై తక్షణమే కేసులను ఎత్తివేయాలి




కరీంనగర్ జూలై 7 ప్రజాపాలన ప్రతినిధి :శాంతియుతంగా ఆందోళన నిర్వహించిన ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకుల పై పెట్టిన కేసులను తక్షణమే ఎత్తివేయాలని స్కూల్ యాజమాన్యాన్ని అరెస్టు చేసి రిమాండ్ కు పంపించాలని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరువతి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గజ్జల శ్రీకాంత్ లు డిమాండ్ చేశారు. గురువారం నాడు స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బ వారు మాట్లాడుతూ జమ్మికుంట లోని న్యూ మిలియన్ స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా అఖిల అనే విద్యార్థిని చనిపోయిన సంఘటకు స్పందించి ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు చనిపోయిన విద్యార్థి కుటుంబాన్ని న్యాయం చేయాలని, మృతికి కారకులైన స్కూల్ చైర్మన్ తక్షణమే కేసులు పెట్టి న్యాయ విచారణ జరపాలని శాంతియుతంగా ఆందోళన చేసిన ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకుల పై అనేక సెక్షన్ ల క్రింద పోలీసులు కేసులు నమోదు చేశారని వారు తెలిపారు. ఆదివారం పొద్దున చనిపోయిన విద్యార్థిని సోమవారం రాత్రి 9 గంటలకు పోస్టుమార్టం చేయుడానికి గల కారణాలు తెలుపాలని వారు డిమాండ్ చేశారు. స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా చనిపోయిన విద్యార్థి ని యాజమాన్యం పైన కేసులు పెట్టకుండా న్యాయ విచారణ జరపాలని ఆందోళన చేసిన విద్యార్థి యువజన నాయకుల పై కేసులు పెట్టడాన్ని ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నాయని వారు తెలిపారు. చనిపోయిన విద్యార్థిని గల కారణాలు నేటి వరకు తెలియకపోవడం దీని వెనుక అధికార పార్టీ నాయకుల హస్తం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని వారు అన్నారు. పాఠశాల యాజమాన్యం అధికార పార్టీ ఎంపీపీ కావడం వల్ల అధికార పార్టీ నాయకుల ప్రభలంతో అక్రమ కేసులు పెట్టారని వారు ఆరోపించారు. గౌరవ సిపి గారు న్యాయ విచారణ చేసి విద్యార్థి యువజన నాయకులపై పెట్టిన కేసులను తక్షణమే ఎత్తివేయాలని వారు కోరారు. విద్యార్థి మృతికి కారణమైన స్కూల్ యాజమాన్యాన్ని తక్షణమే అరెస్టు చేసి రిమాండ్ కు తరలించి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి తక్షణమే శిక్ష పడే విధంగా చూడాలని వారు అధికారులను కోరారు. విద్యార్థి యువజన సంఘాల నాయకులపై తక్షణమే కేసులు వ్యక్తివెయ్యాలని న్యాయవిచరణ జరపాలని వారు డిమాండ్ చేశారు. కేసులు ఉపసంహరించుకోకపోతే ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు మరింత ఉద్రిక్తం చేస్తామని వారు తెలిపారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా సహా కార్యదర్శి నగావత్ శ్రీనివాస్ నాయక్. ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్ష కార్యదర్శులు రోహిత్ అరవింద్ నాయకులు ప్రవీణ్ అభిషేక్ సాయి సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## పాలను అమ్ముతూ పాడి రైతులు అభివృద్ధి చెందాలి: ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



బెల్లంపల్లి జూలై 7 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి నియోజకవర్గంలోని పాడి రైతులు పాలను అమ్ముతూ ఆర్థికంగా బలపడాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు.గురువారం బెల్లంపల్లి పట్టణంలో జరిగిన విజయ పాల ఉత్పత్తిదారుల అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు, ప్రభుత్వపరంగా పాడి రైతులకు కావలసిన అన్ని అవసరాలను తీరుస్తామని వాటిని వినియోగించుకొని ఆర్థికంగా లబ్ధి పొందాలని ఆయన హితవు పలికారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం కళ్యాణి-భీమగౌడ్ , వైస్ చైర్మన్ మోటపలుకుల రాజశేఖర్ , డైరెక్టర్లు, బెల్లంపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ సుదర్శన్ , కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, తెరాస, నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు .

## సొంత స్థలంలో ఇల్లు కట్టుకునేవారికి మూడు లక్షలు ఇవ్వాలి: కేటీఆర్ కు విజ్ఞప్తి చేసిన కొలిపాక శ్రీనివాస్



బెల్లంపల్లి జూలై 7 ప్రజా పాలన ప్రతినిధి: సొంతంగా స్థలం ఉండి ఇల్లు నిర్మించుకునే వారికి మూడు లక్షల రూపాయలు ఇస్తామని కేటీఆర్ చేసిన ప్రకటన, ప్రకటనగానే మిగిలిపోయిందని, వెంటనే సొంత స్థలాలు కలిగి వుండి, ఇల్లు నిర్మించుకునే వారికి ప్రభుత్వం ద్వారా అందించే మూడు లక్షల రూపాయలు వెంటనే మంజూరు చేయాలని బెల్లంపల్లి పట్టణ మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధి కొలిపాక శ్రీనివాస్, మంత్రి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత స్థలం ఉండి ఇల్లు లేనీ పేదలకు, గృహ నిర్మాణం కోసం 3లక్షలు ప్రభుత్వసహాయం అందించాలని, ఇప్పటి వరకు నిర్మాణం పూర్తి అయినా డబల్ బెడ్రూమ్ లను అర్హులైన వారికి వెంటనే స్వాధీనం చేయాలని, ప్రభుత్వభూమిలో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వఖాళీ భూములను పట్టణ అభివృద్ధి కై నిరుపేద లైన బడుగు బలహీనవర్గాల వారికీ మంజూరు చేయాలని, ఆయన డిమాండ్ చేశారు. గతం లో జి ఓ నంబర్ 58, 59 ద్వారా ఇల్ల పట్టాలకోసం చేసుకున్న దరఖాస్తు దారులకు వెంటనే పట్టాలు మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించిన ఎమ్మెల్యే



బెల్లంపల్లి జూలై 7 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి నియోజకవర్గంలోని కాసిపేట మండలం సోనాపూర్ గ్రామానికి చెందిన, దేవ్ బాయ్ కి 60 వేల రూపాయలు, అలాగే కన్నెపల్లి మండలం వీరాపూర్ కు చెందిన సోమ్ల చంద్రుమేరాకు 34, 500 ల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను గురువారం నాడు స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య లబ్ధిదారులకు అందించారు.ఈ కార్యక్రమంలో కాసిపేట రైతు బంధు సమితి అధ్యక్షులు పోశం, మాజీ జెడ్పిటిసి సత్తయ్య, కన్నెపల్లి మండలం యూత్ నాయకులు జిల్లెల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా మంచినీటి వ్యాపారం

తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి :తాండూర్ నియోజకవర్గంలో మంచినీటి వ్యాపారం జోరుగా కొనసాగుతుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు .గతంలో మంచినీరు తాగడానికి సిద్ధంగా ఉందని ఇప్పుడు డబ్బులు ఇస్తేనే మంచినీరు దొరుకుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .ఎన్నికలప్పుడు నాయకులు అది చేస్తాం ఇది చేస్తామని గొప్పలు చెప్పుకోవడం తప్ప కనీసం మంచినీరు కూడా తాగటానికి ఇవ్వడం లేదని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు .తాండూర్ నియోజకవర్గంలోని బషీరాబాద్ యాలాల తాండూర్ మండలంలో మంచినీటి కోసం పడరాని పాట్లు పడుతున్నారుభగీరథ పథకంమంచినీటి పథకాన్ని భద్రత మంచినీటి పథకం ద్వారా గ్రామంలో ఇంటింటికినల్లకలెక్షన్ ఇచ్చిన మీరు రాక ప్రజలు మంచి మంచి నీటినికొనుగోలు చేసి తాగుతున్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించి చేయూతనందించిన రాయల..



పాలేరు జులై 7 ప్రజాపాలన ప్రతినిధి నేలకొండపల్లి మండలం రాయి గూడెం గ్రామంలో ఇటీవల మరణించిన మూడు కుటుంబాలకు మరియు అనారోగ్యంతో బాధపడుతున్న ఒక కుటుంబానికి ఊటుకూరి ముత్తయ్య దేగల భద్రమ్మ ఆకం పుల్లయ్య ఇరిగి దేడ్ల కొండలు లకు ఒక్కొక్క కుటుంబానికి 100 కేజీలు బియ్యాన్ని మరియు నిత్యావసర సరుకులు అందించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల నాగేశ్వర రావు, సహకారం తో నేలకొండపల్లి మండల నాయకులు పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని,ల ద్వారా అందజేశారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు, సూరపల్లి రవి, గట్టిగుండ్ల వెంకన్న, యాతాకుల శ్రీనాథ్, మేదరమెట్ల సతీష్, పగిడి కత్తుల సుదర్శన్ నంబూరి నరేష్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు బోయిన నాగరాణి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు



జన్నారం రూరల్, జూలై 07, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో యమ్అర్పిఎస్ మందకృష్ణ మాదిగ యాభైఎనిమిద వ పుట్టినరోజు వేడుకలను మండల కేంద్రంలో అ సంఘ నాయకులు ఘనంగా గురువారం జరుపుకున్నారు, ఈ సందర్భంగా మండల కేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్ పంచిపెట్టుకున్నారు, స్థానిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా స్థానిక యమ్అర్పిఎస్ సీనియర్ నాయకుడు మామిడిపెల్లి ఇందయ్య మాట్లాడుతూ మాదిగల సంక్షేమం కోసం అయన ఎంతో కృషి చేశాడని ఈ రోజు మాదిగలకు రాష్ట్రంలో ఒక గౌరవం ఒక గుర్తింపు వుంది అంటే మందకృష్ణ మాదిగ వలనే వచ్చినదని అయన అన్నారు, రాష్ట్రంలో యమ్అర్పిఎస్ పార్టీ అవిర్భావించి నేటికి ఇరువైఎనిమిది సంవత్సరాలు గడిచాయని అయన గుర్తు చేశారు, గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలనలో చిన్న పిల్లలకు గుండె ఆపరేషన్లు కోసం ఉచిత వైద్యం చేయాలని పోరాటం చేసిన వ్యక్తిని అయన తెలిపారు, వికలాంగుల హక్కుల పట్ల సరైన న్యాయం చేయాలని వారికి ఫించన్ల విషయంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేసినా గొప్ప వ్యక్తి అని తెలిపారు, ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ సీనియర్ నాయకుడు బోర్లకుంటా ప్రభుదాస్, మండల యమ్అర్పిఎస్ నాయకులు దూమల్ల ప్రశాంత్, ప్రవీణ్, రత్నం లచ్చన్న, జంగం రవి, దూమల్ల రమేష్, మంద రాజేష్, ప్రభుదాస్, సునీల్, జైకుమార్, సురేష్, ఏసుదాస్, అజేయ్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో తల సేమియా బాధితులకి ఫ్రీ బ్లడ్ డొనేషన్ శిబిరం



మధిర జూలై 7 ప్రజాపాలన ప్రతినిధి నియోజకవర్గ పరిధిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఈనెల9వ తారీకు శనివారం నాడుకృష్ణ ఎంటర్ప్రైజెస్ ఇండియన్ పెట్రోల్ బంక్ పక్కన విజయవాడ రోడ్డు మధిర మధిరలో తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ ఇంచార్జ్ శంకర్ గౌడ్ ఆదేశాల మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ రాము తాళ్లూరి సూచన సలహాలతో ఖమ్మం జిల్లా నాయకులు సహాయంతో తల సేమియా రక్త శిబిరం మధిర లో ఏర్పరచడం జరిగింది ఈ సందర్భంగా లిజనసేన పార్టీ మధిర నియోజకవర్గ నాయకులు లితాళ్లూరీ డేవిడ్ మాట్లాడుతూలి సమస్య ఎక్కడుందో అక్కడ జనసేన ఉ ండాలని శ్రీ పవన్ కళ్యాణ్ ఏదైతే చెప్పారో అదే విధంగా ఖమ్మం జిల్లాలో 300 మంది తల సేమియా బాధితులు ఉన్నారు వారికి 15 రోజులకు ఒకసారి వారికి రక్తం ఎక్కించకపోతే ప్రాణాలకు ప్రమాదం జరుగుతుంది కావున మధిర నియోజకవర్గంలో ఉన్నటువంటి జనసేన కార్యకర్తలు శ్రీ పవన్ కళ్యాణ్అభిమానులు రక్త శిబిరానికి వచ్చి తల సేమియా వ్యాధితో బాధపడుతున్న బాధితులకి రక్తం ఇచ్చి వారి ప్రాణాలను కాపాడతారని రక్తం ఇచ్చి పేరు నమోదు చేసుకోగలరని మనస్ఫూర్తిగా మధిర నియోజకవర్గ జనసేన పార్టీ తరపున కోరుకుంటున్నాం ఈ కార్యక్రమంలో గద్దల వంశీ గద్దల పవన్ గార్లపాటి రవి, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారికి వెండి చెంబు కలశం వితరణ



ఎర్రుపాలెం జులై 6 ప్రజా పాలన ప్రతినిధి ఎర్రిపాలెం మండలం జమలాపురం గ్రామంలోస్వామివారి పాదాల చెంత వివాహఆహ్వాన పత్రికసమర్పణ లిఒక్కటవ్వబోతున్న వివాహ జంటకు చల్లని దీవెనలు చూపాలని వేడుకోలులిజమలాపురం: తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాధురి దంపతులు సందర్శించారు.ఒక్కటవ్వబోతున్న మా కుమార్తె సప్నిరెడ్డి, అల్లుడు అర్జున్ రెడ్డిలపై చల్లని దీవెనలు చూపాలని... కలకాలం ఈ జంటపై జమలాపురం వెంకటేశ్వర స్వామి వారి చల్లని దీవెనలు ఆశీస్సులు ఉండాలని వేడుకున్నారు. వేదపండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు చేసి స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు వివాహ వేడుక ఆహ్వాన పత్రికను స్వామివారికి సమర్పించారు..ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ పెద్దలు అయిలూరి వెంకటేశ్వర రెడ్డి, జడ్పిటిసి శ్రీమతి శీలం కవిత , టిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు మాజీ డిసీసీబి డైరెక్టర్ మాజీ జెడ్పిటిసి అంకసాల శ్రీనివాసరావు , తుళ్ళూరి బ్రహ్మయ్య మువ్వా విజయబాబు , బేబీ స్వర్ణకూమారి మాజీ సర్పంచ్ గుర్రాల విజయ మాజీ శీలం అక్కమ్మ, జంగా పుల్లారెడ్డి, శీలం అక్కిరెడ్డి , మొగిలి అప్పారావు , కూరపాటి సుందరమ్మ కూరపాటిజానారెడ్డి, కృష్ణార్జున రావు , సంజీవరెడ్డి , రమణారెడ్డి శీలం శ్రీనివాస రెడ్డి ,మాదవ రెడ్డి , గూడూరు నర్సింహ రెడ్డి లక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ముక్కర రామకృష్ణ రెడ్డి , రవీంద్ర రెడ్డి ,అయిలూరి నాగిరెడ్డి , శీలం వెంకటేశ్వర రెడ్డి , శీలం వెంకటనారాయణ రెడ్డి, కత్తి కృష్ణ మోహన రావు ,రేమిడిచెర్ల సర్పంచ్ రాజు, వెంకయ్య ,లక్కిరెడ్డి నర్సిరెడ్డి , మల్లికార్జున రెడ్డి , మధుసూదన్ రెడ్డి యన్నం శ్రీనివాస్ రెడ్డి , షేక్ హుస్సేన్ శీలం వెంకట్రామిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు శీలం ఉమా మహేశ్వరి బొర్రా నారాయణ , చిన్న రాము, హుస్సేన్, ప్రశాంత్,యన్నం కోటేశ్వరరావు , కటికల శీతారామిరెడ్డి ,మనగలూరి మొరళీ , గాబ్రియేల్ టిఆర్ఎస్ నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

## ర్యాంకులు సాధించిన విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే సండ్ర..



తల్లాడ, జూన్ 7 (ప్రజా పాలన న్యూస్): తల్లాడ మండలంలోని రెడ్డిగూడెంలో ఉన్న క్రీస్తుజ్యోతి జూనియర్ కళాశాల విద్యార్థులను సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య గురువారం సన్మానించారు. ఆ కళాశాలకు చెందిన షేక్. ఆరిఫా (ఎంపీసీలో) 446, (బైపీసీలో) నేహా 434, వినోద్ 434, (సీఈసీలో) అక్షయ 483 మార్కులను సాధించారు. రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంకు కైవసం చేసుకున్న ఆ విద్యార్థులను ఎమ్మెల్యే సండ్ర శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఫలితాలు సాధనకు కృషి చేసిన ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. చదువుకుంటేనే బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, టిఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెమ్ వీర మోహన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ బద్ధం నిర్మల, కళాశాల ప్రిన్సిపాల్ ఫ్రాన్సిస్, వైరా ఏఎంసీ చైర్మన్ ధూపాటి భద్రరాజు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకట్ లాల్, అంబేద్కర్ నగర్, గొల్లగూడెం సర్పంచ్ లు జొన్నలగడ్డ కిరణ్ బాబు, నారపోగు వెంకట్, నాయకులు గరిడేపల్లి వెంకటేశ్వరరావు, బద్దం కోటిరెడ్డి, ఎంపీటీసీ రుద్రాక్ష బ్రహ్మం, ఉపసర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు, నాయకులు కోదూరు వీర కృష్ణ, గుండ్ల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.


"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు ఫూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో ఫూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేడ్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ | Rs 5000/- |
| 13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్. | Rs 5000/- |
| 14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ | Rs 2000/- |
| 15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ | Rs 2000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్ను సంప్రదించగలరు
మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 08, జులై 2022

# వీరి ధిక్కారం, వారి తిరస్కారం

హైదరాబాద్ పోరాటంలో ఎవరు గెలిచినట్టు? స్పష్టంగా, ఏ శషభిషలు లేకుండా తీవ్ర విమర్శలు గుప్పించిన కేసియారా, తన విస్మరణతో బేఖాతరు సమాధానం ఇచ్చిన నరేంద్ర మోడీయా? అసలు మొత్తం సన్నివేశాన్ని మోడి, కేసీయార్ ద్వంద్వ యుద్ధంగా పరిగణించడం సరి అయినదేనా? ఇట్లా ఆలోచించడం మూలంగా, అసంకల్పితంగానే, అందరూ, మోడీతో కేసీయార్‌ను సమఉజ్జీగా, తెలంగాణను కూడా మించిన పరిధిలో, గుర్తించడం లేదా? ఒప్పుకుని తీరవలసిన విషయం ఏమిటంటే, బీజేపీ చాలా స్పీడులో ఉంది. కొత్తగా ఒక రాష్ట్రాన్ని జేబులో వేసుకున్న గర్వంలో, రాజసూయం చేస్తున్నంత పరాక్రమ ఉద్రేకంలో ఉన్నది ఆ పార్టీ. హైదరాబాద్‌ను తమ జాతీయ కార్యవర్గం భేటీకి ఎంచుకోవడం, సమస్త పార్టీ, ప్రభుత్వ యంత్రాంగాలు వాలిపోయి తెలంగాణ అంతటినీ చుట్టేయడం ఇవేవీ ఏ ఉద్దేశం లేకుండా జరిగినవి కావు. తెలంగాణ ముఖ్యమంత్రి ప్రదర్శించిన ధిక్కారాన్ని ఏ మాత్రం గుర్తించకపోవడం ఓ వ్యూహం లేకుండా జరిగిందీ కాదు. నీతో మాకు సంవాద మేమిటి, మేము చేయదలచుకున్నది చేయగలిగినప్పుడు– అన్న ధోరణి అది. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం పక్కా అని ప్రకటించడంలో, తాము అనుకున్నది సాధిస్తామన్న సంకల్పం ఉన్నది. బహుశా అందులోని హెచ్చరిక, లేదా బెదిరింపు గులాబీ దళ నేతకు అర్థమయ్యే ఉంటుంది. నిజానికి, రాజ్యాంగ ప్రక్రియల పాటింపు, లోకనింద భయమూ ఎంతో కొంత తప్పనిసరి అయినందునే, మరీ అఘాయిత్యంగా కనిపించే రకం ప్రభుత్వ కూల్చివేతలకు బీజేపీ పాల్పడ లేదు. అంటే, అస్సలు ప్రయత్నించలేదని కాదు, మరీ దూకుడుగా, జబర్దస్తీగా వ్యవహరించిన సందర్భాలున్నాయి. అరుణాచల్, ఉత్తరాఖండ్, గోవా వంటి తీవ్ర ఉదాహరణలు పక్కనపెడితే, మిగతా చోట్ల జనం ఏమనుకుంటున్నారో అన్న పట్టింపు ఉండింది. కర్ణాటక, మధ్యప్రదేశ్, ఇప్పుడు మహారాష్ట్ర.. ఈ మూడు రాష్ట్రాల విషయంలో, బలాబలాల తూకంలో ఉన్న సమస్యను మొదటి దశలో బీజేపీ తనకు అనుకూలంగా మలచుకోవడానికి సమస్త న్యాయ, అన్యాయ పద్ధతుల ద్వారా ప్రయత్నించి, అది సాధ్యం కానప్పుడు వెనక్కి తగ్గినది. సమయం కోసం ఎదురుచూడడం ఒక పద్ధతిగా నడచింది. శాసన సభ్యులను కొనుగోలు చేయడం దగ్గరనుంచి, పార్టీలను చీల్చడం దాకా తరువాతి దశలో అనుసరించిన రాజనీతిలో ఎవరూ అవినీతి చూడడం లేదు. మహారాష్ట్రలో శివసేన, ఎన్సీపీ, కాంగ్రెస్ మిశ్రమ ప్రభుత్వం ఏర్పడడానికి ముందు జరిగిన తతంగంలో సుప్రీం కోర్టు జోక్యం చేసుకోవలసి వచ్చింది. ఇప్పుడు జరిగిన శివసేన చీలిక, ఉద్ధవ్ పతనం పరిణామాలలో న్యాయ పరమైన జోక్యం జరగలేదు. బహుశా, అంతా పద్ధతి ప్రకారం జరిగిందన్న భావనే కారణం. తెలంగాణ రాష్ట్రంలో ఆపరేషన్‌ను అవకతవకగా జరిపి, అభాసుపాలు కావడం కంటే, పద్ధతి ప్రకారం చేసి విజయం సాధించాలని బీజేపీ అనుకుంటోంది కాబోలు. తెలంగాణలో ఏమి జరిగినా కాంగ్రెస్ గెలవకూడదనేది బీజేపీ లక్ష్యం. ఆ ప్రధాన సూత్రానికి లోబడి, కేసీయార్‌ను దెబ్బ తీయాలి. ఇప్పటికిప్పుడు తెలంగాణలో పార్టీని పునాదుల నుంచి నిర్మించి, తామే పోటీ పడడం కంటే, మహారాష్ట్ర తరహా ఆపరేషన్లు ఏవో ఆలోచించడం మంచిదని అమిత్ షా అనుకుంటున్నారేమో! ప్రక్రియలను, పద్ధతులనూ పాటిస్తూ తనను దెబ్బతీయడం ఏమంత కష్టం కాదని కేసీయార్‌కు తెలుసును. అందుకే లోకనింద భయమే మోడి నుంచి తనను రక్షించాలని అనుకుంటున్నారు. ఒక వేళ ఎన్నికల కంటే ముందే, తన మీద కేంద్రం కానీ మోడి కానీ ఏదైనా చర్య తీసుకుంటే, తనలోని తప్పుల వల్ల కాక, తనతో ఉన్న రాజకీయ వైరంతోనే కక్ష సాధింపు చేస్తున్నారని ప్రజలముందుకు వెళ్ళడానికి ఉంటుంది. శివసేన విషయంలో ప్రజలు తటస్థంగా ఉండిపోయి, షిండేకు మార్గం సులభం చేశారు. తన విషయంలో అట్లా జరగకుండా, ప్రజలను తనవైపు సైద్ధాంతికంగా, రాజకీయంగా సమీకరించుకునే ప్రయ త్నం కేసీయార్ చేస్తున్నారు. బీజేపీకి తనను తాను ఎంతటి శత్రువుగా స్థిరపరచుకుంటే, తనకు అంత నైతిక బలం ఉంటుందని ఆయన ఆలోచన. ప్రధాని హైదరాబాద్ రాక సందర్భంగా కేసీయార్ అనుసరించిన వైఖరిలోని తీవ్రతను చూసిన తరువాత, ఇదేదో, ప్రత్యర్థుల ఓట్లను చీల్చి, వచ్చే ఎన్నికలను గట్టెక్కడం వంటి ప్రయోజనాలకు ఉద్దేశించిన వైఖరి కాదేమో అనిపిస్తున్నది. టీఆర్ఎస్ – బీజేపీ పెద్ద స్థాయిలో కూడబలుక్కుని ఇవన్నీ చేస్తున్నాయనుకునే ఆలోచనలకు విలువ ఇస్తే తప్ప, ఇదంతా ఎన్నో అనూహ్య పరిణామాలకు దారితీయగల వ్యవహారం. మజ్లిస్ స్నేహాన్ని వదిలిపెట్టి, బీజేపీతో కలిస్తే, కేసీయార్‌కు వచ్చే నష్టమేమీ లేదు, ఆత్మ నిర్భరత తప్ప. కేసీయార్, బీజేపీ కలిస్తే, మజ్లిస్ ఓట్ల ప్రమేయం లేకుండానే గెలవవచ్చు. ఎట్లా గెలిచినా, బీజేపీ రాకుండా చేయడానికి కాంగ్రెస్‌తో, కాంగ్రెస్ రాకుండా చేయడానికి బీజేపీతో కలవవచ్చు. ఏమి చేసినా, మైల పడిపోయేంత విలువల మడి కట్టుకున్న నాయకుడు కాదాయన. అయినా కేసీయార్ తన ఉనికిని తాను అనుకున్న పద్ధతిలో నిలబెట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారంటే, ఆ పోరాటాన్ని మెచ్చుకోవచ్చు. అంతేకాదు, దేశం మొత్తం మీద మమతా బెనర్జీ తప్ప ఇంత గొంతుతో ప్రధానిని తిడుతున్న నాయకుడు మరొకరు లేరు. ప్రత్యామ్నాయాలూ ఫ్రంట్లూ కూటములూ లేకున్నా కానీ, అనుకున్నట్టుగానే బీయారెస్ మొదలుకాని పార్టీగా మిగిలినా సరే, మోడీతో తలపడిన నేతగా కొన్ని మార్కులు కేసీయార్ ఖాతాలో పడిపోయాయి. కాకపోతే, ఆయన పోరాటాల్లో ఆయన తప్ప ప్రజలు ఉండరు. తెలంగాణను ఒంటిచేత్తో సాధించినట్టు గానే, ఈ పోరాటాన్ని కూడా తాను ఒక్కడి గానే గెలిచేస్తారని అనుకుంటారు. కేవలం వాక్చాతుర్యంతోనే అన్నీ సాధించగలనని అనుకుంటారు. తెలంగాణ మీద బీజేపీ కన్ను, కేవలం మరొక రాష్ట్రాన్ని దిగమింగడానికి మాత్రమే అనుకుంటే, పొరపాటు. తెలంగాణలో అధికారం ఆ పార్టీకి ఒక సైద్ధాంతిక ప్రతీకాత్మక విజయం అవుతుంది. అగస్త్యుడు వింధ్య దాటినంత విశేషం అది. కర్ణాటకలో ఇప్పటికే వేసిన పాగా బీజేపీకి ఏమంత పెద్ద విజయం కాదు. అది ఇంకా పూర్తిగా స్థిరపడనూ లేదు. కన్నడ సమాజం స్థిరపరచుకున్న సహజీవన, ప్రగతి శీల, సమభావనా విలువలను ఛిద్రం చేసే ప్రక్రియ మొదలయింది కానీ, ఉత్తరప్రదేశ్ మాదిరిగా మారిపోవడానికి ఆ రాష్ట్రం ఇంకా సిద్ధంగా లేదు. దక్షిణాది రాష్ట్రం కావడమే ఆ సంపూర్ణ పరివర్తనకు అవరోధంగా ఉన్నది. చరిత్ర లోని సమస్యాత్మక కోణాన్ని ఆధారం చేసుకుని, తెలంగాణ లో అధికారానికి నిచ్చెనలు వేయాలని చూస్తున్న బీజేపీ, ఇక్కడి పోరాటాల ఫలితంగా వచ్చిన ఆధునిక విలువలను అధిగమించి విస్తరించవలసి ఉన్నది. ప్రాంతీయ పార్టీలను నిర్వీర్యం చేయడం, సాధ్యం కాకపోతే వాటిని తన కూటమిలో భాగమయ్యేట్టు చూడడం, ప్రాంతీయ సామాజిక లక్ష్యాలను అప్రధానం చేయడం, బీజేపీ రాజకీయ విస్తరణ వ్యూహంలోని అంశాలు. అంటే, ఒక రకంగా ప్రాంతీయ అభివృద్ధి ఆశయాలకు, జాతీయ లక్ష్యాలకు మధ్య వైరుధ్యం, పోటీ. ఈ పోటీలో కేసీయార్ తెలిసో తెలియకో ఘర్షణాత్మక వైఖరి తీసుకున్నారు. ఏమి జరుగుతుందో చూద్దాము అన్నట్టుగా తెలంగాణ ప్రజలు హైదరాబాద్‌లో మోహరింపులను చూశారు కానీ, మహాబలునితో తలపడే బలహీనుడంటే అందరికీ అంతిమంగా సానుభూతే కలుగుతుంది. ఆ మేరకు తెలంగాణలో కేసీయార్ దే గెలుపు, మరి ఈ సన్నివేశాన్ని చూస్తున్న దేశవ్యాప్త పరిశీలకుల అంచనా ఏమిటో తెలియాలి!

# తీస్తా సెతల్వాద్‌పై 'మోడీ రాజ్' వేట

దేశ చరిత్రలో బహుశా ప్రపంచ న్యాయ చరిత్రలో ఒక సుప్రీంకోర్టు తీర్పు...హక్కుల కోసం పోరాడేవారి అరెస్టుకు ఆధారం కావడం జరిగివుండదు. మన స్వాతంత్ర్య అమృతోత్సవం అందుకు సందర్భమైంది. అమానుషమైన గుజరాత్ నరమేధంలో ప్రాణాలు కోల్పోయిన వేలాది మంది కుటుంబాలకు న్యాయం కోసం నిర్విరామ కృషి చేస్తున్న తీస్తా సెతల్వాద్‌ను అన్యాయంగా అరెస్టు చేయడానికి గుజరాత్ పోలీసులు అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పునే కారణంగా చూపించారు మరి! గుజరాత్ నరమేధం ఇటీవలే 20 ఏళ్లు పూర్తి చేసుకున్న తరుణంలోనే సుప్రీం కోర్టు నరేంద్ర మోడీకి క్లీన్ చిట్ ఇవ్వడం లేదా గతంలో సిట్ ఇచ్చిందని నిర్ధారించడం యాదృచ్ఛికం కాదు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తీర్పును స్వాగతిస్తూ ఈ మారణహోమానికి అప్పటి ముఖ్యమంత్రి మోడీపై ఆరోపణలు, అంతులేని బాధ కలిగించినా గరళ కంఠుడిలా భరించారని పొగడ్తలు కురిపించారు. అప్పట్లో మోడీ గుజరాత్ హోంశాఖ చూస్తుంటే సహాయ మంత్రిగా పనిచేసిన అమిత్‌షా ఒక బూటకపు ఎన్‌కౌంటర్ కేసులో తను మూడు మాసాలు జైలు పాలైన సంగతి గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు మోడీ దేశ ప్రధానిగా వుంటే షా దేశానికే హోంమంత్రిగా వున్నారు. సుప్రీం తీర్పు పేరిట శరవేగంగా తీస్తా సెతల్వాద్‌ను అరెస్టు చేయడంలో ఈ పరిణామం ప్రతిబింబిస్తుంది. సిట్ క్లీన్‌చిట్ ఇచ్చిన తర్వాత కూడా ఈ మారణహోమం మరుగున పడకుండా కొనసాగించడంలో కొన్ని శక్తులు దురుద్దేశ్యంతో పని చేస్తున్నాయనీ, వారిని బోనెక్కించాల్సి వుందని ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. సాక్ష్యాలు చెప్పిన కొందరు పోలీసు అధికారులనూ తమ ప్రయోజనాలు నెరవేరలేదన్న అసంతృప్తితో మాట్లాడారని కొట్టివేసింది. గుజరాత్ టెర్రరిస్టు వ్యతిరేక పోలీసులు మరుసటి రోజున తీస్తాను నిర్బంధం లోకి తీసుకున్నారు. ముందస్తు నోటీసు లేకుండా ఇంట్లోకి ప్రవేశించి సోదాలు చేశారు. దీన్ని నిరసిస్తూ మాజీ న్యాయమూర్తులతో సహా 300 మంది సీనియర్ న్యాయకోవిదులు ప్రధాన న్యాయమూర్తి ఎన్.వి రమణకు లేఖ రాశారంటే ఇదెంత అసాధారణంగా వుందో తెలుస్తుంది. తాము చెప్పిన తీర్పు ఉద్దేశం తీస్తా సెతల్వాద్ తదితరుల అరెస్టు కాదని సుప్రీం కోర్టు స్పష్టం చేయాలని వారు కోరారు. అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థలు, సిపిఎం వంటి పార్టీలు, కొందరు మీడియా వ్యాఖ్యాతలు కూడా ఆమె అరెస్టును ఖండించారు. మరో వంక సోషల్ మీడియాలో పరివార్ పదాతిదళం తీస్తా పైనే గాక ఆమె తాతముత్తాతల పైన కూడా విష ప్రచారం చేస్తున్నది. కేంద్ర రాష్ట్ర సంస్థలు వేటాడుతూనే వున్నాయి.



### తీస్తా నేపథ్యం

తీస్తా ముత్తాత సి.హెచ్. సెతల్వాద్ పార్సీ కుటుంబానికి చెందిన గొప్ప న్యాయ కోవిదుడు. జలియన్‌వాలా బాగ్ మారణకాండకు కారణమైన ఒ.డయ్యర్‌పై విచారణ జరిపిన హంటర్ కమిషన్‌లో సభ్యుడు. పరివార్ పదాతిదళం దీన్ని ప్రతికూలాంశంగా చిత్రిస్తూ ఆయన బ్రిటిష్‌వారి కోసం పని చేసినట్టు చిత్రిస్తున్నది. వాస్తవానికి డయ్యర్‌ను తప్పించేందుకు ఉద్దేశించిన ఆ విచారణలో సి.హెచ్. సెతల్వాద్ భారతీయుల ఆగ్రహాన్ని, నిరసనను ప్రతిధ్వనించే ప్రశ్నలు వేసి డయ్యర్‌కు చమటలు పట్టించాడట. ఆమె తాత ఎం.సి సెతల్వాద్ ఈ దేశపు తొలి అటార్నీ జనరల్. తండ్రి అతుల్ సెతల్వాద్ ముంబాయిలో లాయర్లకు లాయర్‌గా పేరొందారు. ఎమర్జన్సీకి వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి. తీస్తా జర్నలిస్టుగా కొన్ని పత్రికలలో విలేకరిగా పని చేసినా భివాండి, ముంబాయి మత కలహాలను చూశాక మతతత్వానికి వ్యతిరేకంగా పని చేయాలని నిర్ణయించుకున్నారు. అలాంటి భావాలే గల జర్నలిస్టు జావేద్ ఆనంద్‌ను పెళ్లి చేసుకున్నారు. బడా పత్రికలలో కన్నా స్వతంత్ర వేదిక మంచిదన్న అభిప్రాయంతో 1993లో 'కమ్యూనలిజం కంబాట్' పత్రిక స్థాపించారు. అలేఖ్ పద్మశ్రీ, జావేద్ అఖ్తర్, విజయ టెండూల్కర్, రాహుల్ బోస్, క్యాథలిక్ ప్రీస్ట్ కెడ్రిక్ ప్రకాశ్‌లతో కలసి 2002 ఏప్రిల్‌లో సిటిజెన్స్ ఫర్ జస్టిస్ అండ్ పీస్ (సిపిజె) స్థాపించారు. గుజరాత్ మారణకాండను దేశానికి, ప్రపంచానికి చెప్పి చైతన్యపరచడంలో ఈ వ్యవస్థలన్నీ అగ్రభాగాన నిలిచాయి. సబ్ రంగ్ కమ్యూనికేషన్స్ పబ్లికేషన్స్ కూడా జావేద్ ఆనంద్ ఆధ్వర్యంలో అలాగే ఏర్పడింది.

### తప్పుడు కేసులతో వేట

2002 ఫిబ్రవరిలో గోద్రా స్టేషన్‌లో హత్యలు, దానికి ప్రతీకారం పేరిట సాగిన ఊచకోత తర్వాత తీస్తా సెతల్వాద్ తీవ్ర పోరాటానికి దిగారు. నాటి హత్యాకాండలో సామూహిక విధ్వంసం, హత్యలు జరిగిన ప్రదేశాలు చరిత్రలో నల్లని గుర్తుగా మిగిలిపోయాయి. గుల్బర్గా సొసైటీ, బెస్ట్ బేకరీ, నరోదా పాటియా, సర్దార్ పూర్, ఓద్ వంటివి కొన్ని. అన్ని చోట్లా రాక్షసత్వం రాజ్యమేలింది. వెయ్యి మందికి పైగా ప్రాణాలు కోల్పోయినట్టు అధికారపూర్వకంగా ప్రకటించారు గాని వాస్తవానికి అంతకంటే ఎక్కువ మందే మరణించారు. మహిళలపైనా దారుణాలు జరిగాయి. ముస్లింల వెలివేత నడిచింది. అప్పటి ప్రధాని వాజ్‌పేయి కళ్ల నీళ్లు పెట్టుకున్నారు, కవితలు రాశారు, రాజధర్మం పాటించాలని నీతులు చెప్పారు. కాని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి ఆశీస్సులున్న పరివార్ మూకలు, పరోక్షంగా వారికి వత్తాసునిచ్చే పోలీసులు అధికార యంత్రాంగం కారణంగా ఈ ఘాతుకాలను దర్యాప్తు చేయడం, నిందితులను పట్టుకోవడం అన్న ప్రసక్తి లేకుండా పోయింది. సహాయక శిబిరాలలో వున్న బాధితుల పైనే బెదిరింపులు, వేధింపులు నడిచాయి. ఆ ఉద్రిక్త పరిస్థితి లోనే మోడీ ముందస్తు ఎన్నికలకు తొందరపడ్డారు. ఎన్నికల సంఘంపై దాడి చేశారు. ఎట్టకేలకు ఎన్నికలు పెట్టించి భయోత్పాతంలో మరోసారి అధికారం లోకి రాగలిగారు. గుజరాత్‌లో ప్రధాన ప్రత్యర్థి అయిన కాంగ్రెస్ నేతలు కూడా హిందూత్వ ఊపులో తామెక్కడ వెనకబడతామోనని వీటన్నిటిని గట్టిగా ఖండించడానికి వెనుకాడారు. ఆ సమయంలో వామపక్షాలు లౌకిక వాదులతో పాటు తమ సంస్థల ద్వారా నిరంతర కృషి చేసిన, చేస్తున్న వ్యక్తి తీస్తా. అప్పుడే వి.ఆర్.కృష్ణయ్యర్‌తో సహా ముగ్గురు మాజీ న్యాయమూర్తులు, ఇతర ప్రముఖులతో కలసి కన్సర్న్డ్ సిటిజన్స్ ట్రిబ్యునల్ పేరిట విచారణ కమిటీ ఏర్పడింది. దాదాపు మూడు వేల ఫిర్యాదులు ఇతర ఘటనలు విచారించి సమగ్రమైన రెండు సంపుటాల నివేదిక విడుదల చేసింది (ఈ కమిటీ నివేదికను ప్రజాశక్తి బుకహేచిన్ హైదరాబాద్ బుక్ ట్రస్ట్ ఉమ్మడిగా ప్రచురించాయి. ఇప్పుడు మరిన్ని సంస్థలు కలసి ప్రచురిస్తున్నాయి.) ఆ భయంకర కాలంలో తీస్తా బాధితుల శిబిరాలను సందర్శించడం, మరీ హతాశులైన నిరాశ్రయులకు ఆశ్రయమివ్వడం, సాక్ష్యాలు చెప్పేందుకు ధైర్యం కల్పించడం చేశారు. సరిగ్గా ఆ కారణంతోనే మోడీ ప్రభుత్వం సంఘ పరివార్ ఆమెను శత్రువుగా భావించి అడుగడుగునా వేటాడాయి. బాధితులను ఒత్తిడి చేసి, భయపెట్టి సాక్ష్యాలు, వాంగ్మూలాలు తీసుకున్నారని బెస్ట్ బేకరీ కేసుకు సంబంధించిన కీలక సాక్షి జహీర్ షేక్ 2004 లోనే ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై విచారించిన సుప్రీంకోర్టు ఆమె నిర్దోషిగా ప్రకటిస్తూ మోసానికి గాను జహీర్‌కే ఏడాది శిక్ష వేసింది. ఇందుకోసం మోడీ సన్నిహితుడైన శ్రీవాత్సవ...జహీర్‌కు పద్దెనిమిది లక్షలు చెల్లించినట్టు తెహల్కా ఆపరేషన్‌లో తేలింది. మరో 22 మంది సాక్ష్యాలు కూడా బూటకమని సిట్ నిర్ధారించినట్టు టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రత్యేక వ్యాసం రాయగా సిపిజె ఖండించింది. అది సిట్ నివేదిక కాదని, ప్రభుత్వ నివేదిక అని స్పష్టం చేసింది. ఢిల్లీ లోని పాలసీ రిసెర్చి సభ్యుడైన ప్రతాప్ భాను మెహతా కూడా టైమ్స్ వ్యాసం ఆధారంగా తీస్తాపై అలాటి అరోపణలే చేసి తర్వాత వెనక్కు తగ్గారు. బాధితుల కోసం విరాళాలు సేకరించిన తీస్తా వాటిని దారి మళ్లించినట్టు 2013లో నాటి ఘటనలపై మ్యూజియం కోసం వచ్చిన విరాళాలు దుర్వినియోగపర్చిన సిపిజెను నిషేధించాలని గుల్బర్గా సొసైటీ పేరిట ఒక ప్రకటన వెలువడింది. గుజరాత్ క్రైం పోలీసులు దానిపై దర్యాప్తు తతంగం మొదలెట్టారు. మరోవంక సబ్‌రంగ్ పత్రికా ప్రకటన విడుదల చేస్తూ రియల్ ఎస్టేట్ ధరలు మండిపోతున్న కారణంగా మ్యూజియం ఆలోచన విరమించామని, దాతలకు ఆ విషయం చెప్పి ప్రత్యామ్నాయ ప్రతిపాదన ఆలోచిస్తున్నామని తెల్పింది. పూర్తి ఆడిటింగ్ చేసిన తమ ఖాతాలో నిధులు 4,60,285 రూపాయలు మాత్రమేనని కూడా వెల్లడించింది. కాని తమ లెటర్ పాడ్ దొంగిలించి ఈ ఫిర్యాదు చేశారని, వాటితో సంబంధం లేదని కొద్దిరోజుల తర్వాత సొసైటీ అధికార ప్రతినిధులు పోలీసు కమిషనర్‌కు లేఖ రాశారు. అప్పటికే కేంద్రంలో మోడీ ప్రభుత్వం రావడం, మతతత్వ వ్యతిరేక శక్తులపై వేట ఉధృతమైనాయి. అందుకే వీటన్నిటి ద్వారా ఆమెపైన సబ్‌రంగ్‌పైనా దుష్ప్రచారాన్ని కొనసాగనిచ్చారు. వారి ఖాతాలు నిలిపివేశారు. వీటిని విడుదల చేయడానికి, వారికి ముందస్తు బెయిలు ఇవ్వడానికి గుజరాత్ హైకోర్టు నిరాకరించినా సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని తాత్కాలిక ఉపశమనం కల్పించింది. వ్యాపార సంస్థ అయిన సబ్‌రంగ్ ఫోర్డ్ సంస్థ నుంచి విరాళాలు పొందడం విదేశీ విరాళాల చట్టానికి విరుద్ధమని 2017లో మరో కేసు బనాయించారు. తమతో ఆ సంస్థ చేసుకున్న అవగాహన మేరకు తీసుకున్నాం తప్ప చట్ట ఉల్లంఘన జరగలేదని సబ్‌రంగ్ సమాధానమిచ్చింది. మత సామరస్యం కోసం కృషి అన్న ఆశయాలే దేశ వ్యవహారాలలో జోక్యానికి అవకాశమిస్తున్నాయని సర్కారు వింత వాదన చేసింది. సంబంధిత అధికారులు క్రమబద్ధంగా ఆడిట్ చేస్తూనే వున్నారనీ చెప్పింది. అయినా ఏదో పేరుతో వారి కార్యాలయాలపై దాడి, 24 గంటల గాలింపులు చేయడం దేనికంటే వారు సేకరించిన సాక్ష్యాధారాలు వుంటే స్వాధీనం చేసుకోవడమే. ఈ వేధింపుల జాబితా ఇంకా చాలా పొడవైందే.

### సిట్, కోర్టులు చెప్పలేదా?

ఐక్యరాజ్యసమితితో సహా గుజరాత్ ఘటనలను ప్రపంచానికి తెలియజేసిన వ్యక్తి తీస్తా. గుజరాత్‌లో కేసు విచారణ అయితే భయపెడతారంటూ ముంబాయికి మార్పించుకోగలిగారు. 68 కేసుల్లో 120 మందికి శిక్ష పడిందంటే తీస్తా వంటి వారి కృషి ఫలితమే. అయితే ఈ కేసులలో ముందస్తు బెయిలు సులభంగా ఇవ్వడమే గాక శిక్షలు పడినవారికి కూడా వెంటనే స్వేచ్ఛ లభిస్తుండడం విచారకరం. వారు సాక్షులను ఇప్పటికీ బెదిరిస్తూ సంచరిస్తున్నారు. కోర్టులకు వెళ్లడం నిరంతరం జరుగుతూనే వుంది. ఆ క్రమంలోనే జకియా జాఫ్రీ కేసును సుప్రీం కొట్టివేస్తూ పిటిషనర్ తీస్తాకు దురుద్దేశాలు అంటకట్టింది. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నేరస్తులను ఉపేక్షించిందని చెప్పడానికి ఆధారాలు లేవని సిట్ చెప్పిందని న్యాయమూర్తులు పేర్కొన్నారు. సిట్ మోడీకి క్లీన్ చిట్ ఇచ్చిందనే వాదన పాక్షికమైంది. అలా అంటూనే సిట్ పోలీసు అధికారుల ప్రవర్తనను తీవ్రంగా తప్పు పట్టింది. మంత్రులు కంట్రోలు రూమ్‌లో వుండి నడిపించారని తెల్పింది. 2002 ఫిబ్రవరి 27న గోద్రా స్టేషన్ సందర్శించిన ముఖ్యమంత్రి దగ్గరలోనే వున్న గుల్బర్గా సొసైటీలో హత్యాకాండ బాధితులను ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించింది. చర్యకు ప్రతిచర్య అంటూ ఈ హత్యాకాండను పరోక్షంగా సమర్థించడం. మైనార్టీ జనాభా పెరిగిపోతున్నదని ఎన్నికల సభలో చెప్పడం వంటి ఉదాహరణలు ప్రస్తావించింది. తప్పుడు కథనాలతో రెచ్చగొడుతున్న మీడియాను సరిదిద్ది సత్యాలు వెల్లడించే ప్రయత్నం జరగలేదని కూడా చెప్పింది. విహెచ్‌పి నాయకులొకరు అధికారుల సమావేశంలో పాల్గొన్నట్టు విచారణ అధికారి ఎ.కె మల్హోత్రా విమర్శించారు. గుజరాత్ తగలబడుతుంటే ప్రభుత్వాధినేతలు నీరోల్లా వ్యవహరించారని సుప్రీంకోర్టు ఒక దశలో వ్యాఖ్యానించింది. మానవ హక్కుల కమిషన్ మరింత తీవ్రంగా మోడీ ప్రభుత్వాన్ని అభిశంసించింది. సిట్ మోడీని విచారించిన తీరు సరిగా లేదని గుజరాత్ హైకోర్టు వ్యాఖ్యానించింది. నిజానికి ప్రభుత్వం తీరు బాగాలేదంటూనే మోడీపై విచారణ జరపకపోవడానికి సిట్ చూపిన కారణాలు సాంకేతికమైనవే. ఒక కేసులో కోర్టుకు సహకరించేందుకు నియమితులైన అమికస్ క్యూరీ రాజా రామచంద్రన్ మోడీని విచారించాలని వాదించారు. కనుక సుప్రీం కోర్టు తీస్తా సెతల్వాద్ వంటి వారిలో దురుద్దేశాలు చూడటం తలకిందులు తర్కం, అంటే సిట్ నివేదిక అంతిమం అంటే రాజ్యాంగం ఏమయ్యేట్టు? ఇక ఆ పేరుతో ఆమెను అరెస్టు చేయడం రాజ్యం దమననీతి. అదే నూపుర్‌శర్మను అరెస్టు చేయకపోవడమేమిటని సుప్రీం నేరుగా వ్యాఖ్యానించినా ఇంతవరకూ ఎలాంటి చర్య లేదే? నాజీలపై నాటి న్యూరేన్ బర్గ్ విచారణ అటుంచి ఫాసిస్టు చర్యల కారకులపై ఇప్పటికీ పాశ్చాత్య దేశాల్లో విచారణ జరుగుతూనే వుంటుంది. యాభై ఏళ్లనాటి ఎమర్జన్సీని ఇప్పటికీ విమర్శిస్తుంటాము. ఇంకా విచిత్రంగా వందల ఏళ్లనాడు ఆలయాలు కూల్చారనే ఆరోపణలతో ఈ పాలక పక్షీయులు కేసులు పెడితే తీర్పులు వస్తుంటాయి మరి! ఇరవయ్యేళ్ల గుజరాత్ నరమేధంలో నేరస్తులను మర్చిపోవాలన్న సంకేతం సుప్రీం నుంచి ఆశించేదేనా? చెప్పుకోవలసిన అంశాలు ఇంకా చాలా వున్నా ముందు జరగాల్సింది ఆమెను విడుదల చేయడం. దోషులను శిక్షించడం. అవసరమైన వివరణతో ఆమె అరెస్టు తాము చెప్పింది కాదని స్పష్టం చేయాలి. తీర్పును సమీక్షించుకుని సవరించుకోవాలి. లేకపోతే భవిష్యత్తులో బాధితుల తరపున హక్కుల కోసం ముందుకు వచ్చేవారిపై ఇది బెదిరింపు అస్త్రంలా మారుతుంది.

## జడ్.పి.హెచ్.ఎస్ మర్లపాడు లో ఉచిత నోట్ బుక్ పంపిణీ



మధిర జూలై 7 ప్రజాపాల ప్రతినిధి మండలం పరిధిలో గురువారం నాడుజెడ్ పి చ్ ఎస్ మర్లపాడు గ్రామానికి చెందిన పాస్టర్ శ్రీ టైటస్ గారు విద్యార్థులకు సుమారు 10000 విలువ చేసే నోట్ బుక్స్ పంపిణీ చేశారు హెచ్ఎంవెంకఈ సందర్భంగామాట్లాడుతూ దాతల సహకారం తో అవకాశాలను అందిపుచ్చుకుని మంచిగా చదువుకొని గ్రామానికి మరియు పాఠశాలకు మంచి పేరు తీసుకునిరావాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులకు సి ఎస్ ఆర్ ఆధ్వర్యంలో సామాగ్రి అందజేత



మల్లాపూర్, జులై 07(ప్రజాపాలన ప్రతినిధి): మల్లాపూర్ మండల కేంద్రంలోని వడ్డెర కాలనీ ప్రభుత్వ పాఠశాలలో గ్రామానికి చెందిన సుమారు 20 మంది నిరుపేద విద్యార్థులకు చెన్నమనేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సుమారు 25 వేల రూపాయలు విలువ గల పుస్తకాలు పెన్నులు బ్యాగులు తదితర సామాగ్రిని గురువారం చెన్నమనేని శ్రీనివాసరావు ప్రతినిధులు అందజేశారు. ఈ సందర్భంగా చెన్నమనేని శ్రీనివాసరావు ప్రతినిధులు మాట్లాడుతూ గ్రామాల్లో విద్యాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని తెలిపారు.

## 120 రోజుల తర్వాత గల్ఫ్ కార్మికుడి మృతదేహం ఇంటికి చేరిక





కోరుట్ల, జూలై 07 ( ప్రజాపాలన ప్రతినిధి ): కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన శివరాత్రి శ్రీనివాస్,యజమాని చేతిలో చిత్రహింసలకు గురై, అక్రమ కేసు పెట్టడం ద్వారా, ఇంటికి రాలేక మనస్థాపానికి గురై సౌదీ అరేబియాలోనే ఆత్మహత్య చేసుకున్నడు. గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక సభ్యులు నారాయణా, రాజేందర్,రఫిక్,చిన్నయ్య, ఇండియన్ ఎంబెసి అధికారుల మరియు నాస్, ఇర్ఫాన్ సహకారంతో మృతదేహాన్ని ఇంటికి చేర్చారు. 500 కోట్ల నిధులతో ఎన్ఆర్ఐ పాలసీ అమలు చేసి, నిరుపేద గల్ఫ్ కార్మికుడి కుటుంబాన్ని తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని, తక్షణమే ఐదు లక్షల రూపాయలతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావుని గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక సభ్యులు బదుగు లక్ష్మణ్ విన్నవించారు.

## విద్యార్థిని,విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణి చేయడం అభినందనీయం



కరీంనగర్ జూలై 7 ప్రజాపాలన ప్రతినిధి :ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు బుక్స్ అందించడం హర్షదాయకమని, ఇలాంటి పలు సేవల ద్వారా జన్మభూమి రుణం తీసుకోవాలని సూచించారు.గురువారం కలెక్టర్ క్యాంపు ఆఫీసు సమావేశ మందిరంలో నిర్వహించిన లయన్స్ సేవా కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయనున్న లక్ష నోట్ పుస్తకాలను లాంఛనప్రాయంగా కలెక్టర్ ప్రారంభించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా గవర్నర్ లయన్ రిక్కల నారాయన్ రెడ్డి మాట్లాడుతూ సంస్థ ముఖ్య సేవల్లో స్వంత మొబైల్ వాహనం ద్వారా ఉచిత అన్న వితరణ, అతి తక్కువ ధరలకు డయాగ్నాస్టిక్ పరీక్షలు, అవగాహన కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలు, రేకుర్తి లో ఉచిత కంటి ఆసుపత్రి సేవలు, పలు సమాజహిత సేవలు, డయాబెటిక్ ఉచిత పరీక్షలు, పర్యావరణ పరిరక్షణ సేవలు, విద్యార్థుల్లో విలువలు పెంచే లయన్స్ క్వెస్ట్ శిక్షణలు, మహిళా సాధికారత కార్యక్రమాలు, యువతకు నైపుణ్య వికాస కార్యక్రమాలు లాంటి అనేక సేవలను 85 క్లబ్బుల ద్వారా 2900 లయన్ సేవకులు నిరంతరం చేయడం జరుగుతోందని వివరించారు.ఈ కార్యక్రమంతో ప్రముఖ లయన్స్ డా.గుర్రం శ్రీనివాస్ రెడ్డి, నాగుల సంతోష్, హనుమాండ్ల రాజి రెడ్డి, నడిపెల్లి వెంకటేశ్వర్ రావు, డి. నారాయణ రావు, డి.కె.రాజలింగం, డా. కెప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డి, యం. భద్రేషం, సింహరాజు కోదండరాములు, గుంటుక ప్రకాష్, చెవిటి సుదర్శన్, సాయినేని నరెందర్, ఇనుగుర్తి రమేశ్, వడుకాపురం జగదీశ్వరాచారి తదితరులు పాల్గొన్నారు.

# వంతెన వద్ద బి.ఆర్ అంబేడ్కర్ విగ్రహం, వివేకనంద హైలాండ్స్ సుందరీకరిస్తాం



కరీంనగర్ జూలై 7 ప్రజాపాలన ప్రతినిధి :మహనీయుల ఆశయాల ఆచరిస్తూ వారిని గౌరవించడం మన అందరి బాధ్యతగా గుర్తెరుగాలని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ అభివృద్ధిలో భాగంగా గురువారం రోజు మహనీయుల విగ్రహాల హైలాండ్స్ అభివృద్ధి పనులకు మేయర్ సునీల్ రావు, కమీషనర్ సేవా ఇస్లావత్ భూమి పూజ చేశారు. నగరంలోని 58,59 డివిజన్ల పరిధిలోని శివ థియేటర్ వద్ద గల వివేకానంద విగ్రహం హైలాండ్ సుందరీకరణ కు కమీషనర్ సేవా ఇస్లావత్, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి హరిశంకర్, కార్పొరేటర్లు రాపర్తి విజయ, గందె మాధవి మహేష్ తో కలిసి 10 లక్షల నిధులతో హైలాండ్ అభివృద్ధికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం 8 వ డివిజన్ పరిధిలో గల మానేశారు వంతెన వద్ద రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం, హైలాండ్ జంక్షన్ 36 లక్షల నిధులతో అభివృద్ధి చేసేందుకు స్థానిక కార్పొరేటర్ చల్ల శారద రవీందర్ తో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ... భారతదేశం గర్వించదగ్గ గొప్ప వ్యక్తులు మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, స్వామి వివేకానంద విగ్రహాల హైలాండ్స్ ను అన్ని హంగులతో సుందరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. అంబేద్కర్, స్వామి వివేకానంద ఆశయాలను అనుసరిస్తూ వారిని గౌరవించడం మనందరి బాధ్యతగా గుర్తించాలన్నారు. ఇందులో భాగంగా విగ్రహ ఐలాండ్ లను అందంగా తీర్చిదిద్దేందుకు ఈరోజు భూమి పూజ చేసి పనులను ప్రారంభించినట్లు తెలిపారు. మన కొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చాలా కాలంగా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం హైలాండ్ ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. వారి కోరిక మేరకు స్థానిక కార్పొరేటర్ చల్ల శారద వినతి పత్రం దించడం జరిగిందన్నారు. రాజ్యాంగ నిర్మాత అయిన బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహాలను అన్ని హంగులతో తీర్చిదిద్దే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. 15 లక్షలతో చక్కటి విగ్రహం, 21 లక్షలతో హైలాండ్ ను సుంధరీకరిస్తున్నామని తెలిపారు. కరీంనగర్ నగరానికి వచ్చే ప్రజలకు మహనీయుని చక్కటి రూపం కనబడే విధంగా హైలాండ్ ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. అంతే కాకుండా మహనీయులు స్వామి వివేకానంద ఆశయాలను కూడా మనమంతా అనుసరిస్తూ... గౌరవించుకోవాలని పిలుపునిచ్చారు. 58 59 డివిజన్లో పరిధిలో గల శివ థియేటర్ సమీపంలో ఉన్న స్వామి వివేకనంద విగ్రహం ఐలాండ్ ను కూడా అన్ని హంగులతో సుందరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. పది లక్షల నిధులతో హైలాండ్ ను అందంగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. రెండు విగ్రహాల ఏర్పాటుతో నగరానికి నూతన శోభ సంతరించుకుంటుందని తెలిపారు. అంతే కాకుండా నగరంలో 13 హైలాండ్ జంక్షన్ ను 5 కోట్ల రూపాయల నిధులతో త్వరలో నిర్మాణం చేస్తున్నట్లు స్పష్టం చేశారు. . నాలుగు మాసాలు జంక్షన్ హైలాండ్ సుందరీకరణ పనులను వేగవంతంగా పూర్తి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీస్తామన్నారు. నగరంలో ఇప్పటికే 8 కోట్ల రూపాయలతో ప్రజలకు ఆహ్లాదం పంచే విధంగా పార్కులను కూడా అభివృద్ధి చేశామన్నారు. కొన్ని పార్కులు పురోగతి దశలో ఉన్నట్లు స్పష్టం చేశారు. నగర ప్రజలకు రోడ్లు డ్రైనేజీలు వీధి దీపాలు మంచినీటి సరఫరా ఇలాంటి సౌకర్యాలతో పాటు నగరంలో పార్కులను గ్రేవియార్డులను కూడా అందంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. త్వరలో నగరంలో ఎక్కడ స్థలం ఉన్నా ఆ ప్రాంతాన్ని అందంగా తీర్చిదిద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ చర్ల స్వరూపరాణి హరిశంకర్, రాపర్తి విజయ, గందె మాధవి మహేష్, సల్ల శారద రవీందర్, ఈఈ కిష్టప్ప, డీఈ ఓం ప్రకాష్, ఏఈ, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వంపై పోరాటాన్ని మరింత ఉధృతం చేద్దాం



భద్రాద్రి కొత్తగూడెం(ప్రజాపాలన బ్యూరో)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం మండల కేంద్రంలోని ఏ యంని కాలనీ,జగదీష్ కాలనీ,లంబాడి కాలనీ,సుభాష్ నగర్ కాలనీ,భూపతి రావు కాలనీలలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ 28వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణలు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించడం జరిగింది.ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఉద్దేశించి సామాజిక ఉద్యమ నాయకులు డాక్టర్ విద్యాసాగర్,ఎమ్మెస్పీ పార్టీ పట్టణ కన్వీనర్ బొడ్డు సత్యనారాయణ మాట్లాడుతూ....ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంలో తీవ్ర నిర్లక్ష్యానికి పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాదిగ,మాదిగ ఉప కులాలు పోరాటం మరింత ఉధృతం చేయాలని అన్నారు.1994 జులై 7న ప్రకాశం జిల్లా ఈదుముడు గ్రామంలో ప్రారంభమైన మాదిగ దండోరా ఉద్యమం మాదిగ,మాదిగ ఉప కులాల అస్తిత్వం ఆత్మగౌరవం హక్కుల సాధన దిశగా పోరాటం చేస్తుందని,ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కోసం గత 28 సంవత్సరాలుగా మణి శ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పోరాటం చేసిన విషయం అందరికీ తెలిసిందేనని, ఎమ్మార్పీఎస్ ఉద్యమం తమ జాతి హక్కుల కోసం ఏర్పడిన తమ జాతి హక్కుల కోసం పోరాటం చేస్తూనే సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలబడి పోరాటం చేసి అనేక పథకాల సాధించి మాదిగ జాతి ఉద్యమం మానవజాతి ఉద్యమంగా మారిందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని అన్నారు.మాదిగలకు ఆత్మగౌరవం గుర్తింపుతో పాటు 1997బి2000 సంవత్సరంలో రెండుసార్లు ఎస్సీ వర్గీకరణ సాధించడం జరిగిందని,2000 సంవత్సరం సాధించిన వర్గీకరణ 2004 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అమలు జరగడం వలన 23 వేల ఉద్యోగాలతో పాటు విద్య అవకాశాలు గణనీయంగా పొందడం జరిగిందని,ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ కొరకు పోరాడి సాధించడం జరిగిందని,గుండె జబ్బుల పిల్లల కొరకు పోరాడి ఆరోగ్య శ్రీ పథకం సాధించడం జరిగిందని, వికలాంగులకు వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు ఫిక్షన్ పెంపు పోరాడి సాధించిందని,రేషన్ షాపుల ద్వారా ప్రతి మనిషికి ఆరు కిలోల బియ్యం పెంచేల పోరాడి సాధించిందని,ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం రద్దు కాబడితే ఢిల్లీ నుండి గల్లీ దాకా పోరాటం చేసి యధావిధిగా కొనసాగిన సాధించిందని,మహిళల మీద అత్యాచారాలకు పాల్పడిన వారిని వెంటనే కఠినంగా శిక్షించడానికి 36 ఫాస్ట్ ట్రాక్ కోర్ట్స్ ను సాధించిందని,మహా జననేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగా 90% ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద వర్గాల సంక్షేమం కోసం వాళ్ల హక్కుల కోసం ఆత్మగౌరం కోసం నిరంతరం పోరాటం చేస్తున్నారని గుర్తు వారు చేశారు.రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ పట్ల మాదిగలను మోసం చేస్తున్నటువంటి అన్ని రాజకీయ పార్టీలను ప్రతి గ్రామంలో నిలదీయాలని అన్నారు. వందరోజుల వర్గీకరణ చేస్తానన్న మోసకారి బిజెపి ప్రభుత్వాన్ని ప్రతిఘటించేందుకు మాదిగ,మాదిగ ఉప కులాల యువత సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం కోఆర్డినేటర్ అలవాల రాజా పెరియర్,కో కన్వీనర్స్ కొమ్మగిరి వెంకటేశ్వర్లు ఉంగుటూరు వీర రాఘవులు,కోట ప్రభాకర్,బొక్క రాంబాబు,తోకల దుర్గాప్రసాద్,కోట రవి,పట్టణ కమిటీ నాయకులు గంజి చంటి,కొత్తపల్లి బాలకృష్ణ,పింగిలి నాగరాజు,పొట్ట పింజర ప్రకాష్,ముయ్యటి శివ,సతీష్, సంతోష్,లోకేష్,చీరాల పార్వతి,సత్యవతి,అక్కల ప్రసాద్ నరసింహారావు,కేశవ,సుబ్రహ్మణ్యం, నాగరాజు,వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

## గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ తహసిల్ చౌరస్తా వద్ద భారీ నిరసన...

### చైర్పర్సన్ డా.భోగ.శ్రావణి



జగిత్యాల, జులై, 07 ( ప్రజాపాలన ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలంటూ డిమాండ్ చేస్తూ తహసిల్ చౌరస్తా వద్ద జగిత్యాల జిల్లా తెరాస ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో చైర్పర్సన్ డా.భోగ.శ్రావణిప్రవీణ్ పాల్గొన్నారు. చైర్పర్సన్ మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం దేశ ప్రజలని పీల్చి పిప్పి చేస్తూ ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నది. అన్ని విధాలుగా అస్త వ్యస్థ జీవనాన్ని అనుభవిస్తున్నారు. మొన్నటికి మొన్న పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరల ప్రబవం రవాణా వ్యవస్థ మీద పడి నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటాయి. అసలే ఇబ్బందిలో ఉన్న బీద ప్రజలను మరింత ఇబ్బంది కి గురి చేస్తూ ఇప్పుడు వండి తినే పరిస్థితి లేకుండా గ్యాస్ సిలిండర్ ధరలు పెంచింది. ఒక ఈ ఏడాదిలోనే 4 సార్లు పెంచుతూ 193 రూపాయలు పెంచింది. మొత్తం గా కలిపి 2 సం లలో 419 రూపాయలు పెంచడం జరిగినది. 2014 లో 410 ఉన్న ధర ఇప్పుడు 1105 కి చేరినది. 2014 కంటే ముందు ఉన్న మహిళ మంత్రులు 5,10 పెరిగితేనే ధర్నాలు నిరసన కార్యక్రమాలు చేసేవారు. మహిళలు ఆగ్రహించి బీజేపీ ని దేశం నుండి తరిమికొట్టే పరిస్థితి రాకముందే పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చెర్మెన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్స్, కో అప్సన్ సభ్యులు, పార్టీ ఉపాధ్యక్షులు ఓల్లే మల్లేశం, ధూమల్ల రాజుకుమార్, ఆనందరావు, మహిళలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బుక్కుల పంపిణీ చేసిన సర్పంచ్ బుడిదరామిరెడ్డి



ఇబ్రహీంపట్నం జూలై తేదీ 7 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మండలంలోని చర్ల పటేల్ గూడా గ్రామంలో ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలకు జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు ఉప్పరిగూడ సర్పంచ్ బూడిదరామ్ రెడ్డి గారి సహకారంతో నోటు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది అనంతరం బూడిద రామిరెడ్డి కి సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకట్ రెడ్డి సర్పంచ్ కంబల్ల పెల్లి గీత రామ్ రెడ్డి తెరాస మండల అధ్యక్ష కార్యదర్శులు చిలుకల బుగ్గ రాములు భాస్కర్ రెడ్డి వార్డు సభ్యులు మహేందర్ తెరాస గ్రామ శాఖ అధ్యక్షులు హరిప్రసాద్ గౌడ్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన రాయల..



పాలేరు జులై 7 ప్రజాపాలన ప్రతినిధి నేలకొండపల్లి మండలం రాయి గూడెం గ్రామంలో ఇటీవల మరణించిన మూడు కుటుంబాలకు మరియు అనారోగ్యంతో బాధపడుతున్న ఒక కుటుంబానికి ఊటుకూరి ముత్తయ్య డేగల భద్రమ్మ ఆకం పుల్లయ్య ఇరిగి దేడ్ల కొండలు లకు ఒక్కొక్క కుటుంబానికి 100 కేజీలు బియ్యాన్ని మరియు నిత్యావసర సరుకులు అందించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల నాగేశ్వర రావు, సహకారం తో నేలకొండపల్లి మండల నాయకులు పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని,ల ద్వారా అందజేశారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు, సూరపల్లి రవి, గట్టిగుండ్ల వెంకన్న, యాతాకుల శ్రీనాథ్, మేదరమెట్ల సతీష్, పగిడి కత్తుల సుదర్శన్ నంబూరి నరేష్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు బోయిన నాగరాణి తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ డ్రైనేజీ దాటి బయటికి రావద్దు

### వ్యాపారులకు మున్సిపల్ కమిషనర్ గంగాధర్ హెచ్చరిక



బెల్లంపల్లి జూలై 7 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి పట్టణంలోని వ్యాపారులు, చిన్న, పెద్ద, దుకాణాల యజమానులు షాపు పరిధి దాటి రేకుల షెడ్డు గాని, ఇంకా ఏవైనా నిర్మాణాలు దాటి బయట లేకుండా చూసుకోవాలని, ఏ ఇతర వస్తువులు కూడా డ్రైన్ బయట పెట్టకూడదని, ఏవైనా నిర్మాణాలు ఉంటే మూడు రోజుల్లో ఎవరికి వారు తొలగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ జి, గంగాధర్ విడుదల గురువారం విడుదల చేసిన ప్రకటనలో హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ నిబంధనలను అతిక్రమించి చేసిన విజ్ఞప్తిని పాటించకపోతే మున్సిపల్ చట్టం ప్రకారం బారి జరిమానాలను విధించడమే కాకుండా, షాపు లైసెన్స్ రద్దుచేసి, షాపులను సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు. షాపు యజమానులు షాపులకు సంబంధించి కొనుగోలు చేసిన వస్తువులను, రాత్రి వేళల్లో అన్లోడింగ్ చేసుకోవాలని, పగటిపూట భారీ వాహనాలను రోడ్లపైకి తెచ్చి అన్లోడింగ్ చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగించకూడదని ఆయన హెచ్చరించారు.

# సామాన్యుల నడ్డి విరిసేలా గ్యాస్ ధరలు పెంచిన కేంద్రం: టిఆర్ఎస్




మధిర జూలై 7 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిజెపి దేశంలో సామాన్యుడి నడ్డి విరిసేలా గ్యాస్ ధరలు పెంచిన కేంద్రానికి త్వరలో ప్రజలు బుద్ధి చెబుతారనిలిదేశాన్ని ఆదాని, అంబానీలకు తాకట్టు పెడుతున్న మోడీ అమిత్ షా .హైదరాబాదులో బోగస్ మాటలు చెప్పిన మోడీ ఢిల్లీ వెళ్లి గ్యాస్ ధరలు పెంచారు.మోడీ పాలనలో దేశం అధోగతి పాలవుతుంది.కెసిఆర్ తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తుంది.జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు.అంబేద్కర్ సెంటర్లో పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా కట్టెల పొయ్యి తో టిఆర్ఎస్ నిరసన.మధిర: కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరల వలన సామాన్యుల నడ్డి విరిచి వారిపై పెనుబారం పడిందని వెంటనే పెంచిన గ్యాస్ ధరలను కేంద్రం తగ్గించాలని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం స్థానిక టిఆర్ఎస్ కార్యాలయం నుండి టిఆర్ఎస్ నాయకులతో కలిసి జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మోటార్స్ సైకిల్ ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ సెంటర్లో కట్టెల పొయ్యి తో గ్యాస్ బండకు పసుపు కుంకుమతో పూజలు చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ హైదరాబాదులో బోగస్ మాటలు మాట్లాడి ఢిల్లీ వెళ్లి గ్యాస్ ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరిచారని ఆయన ఆరోపించారు. పెంచిన గ్యాస్ ధరలతో 1105 రూపాయలు సామాన్యులకు భారంగా మారిందని వారన్నారు.భారతదేశాన్ని ఆదాని అంబానీ లకు మోడీ అమిత్ షా లు తాకట్టు పెడుతున్నారని ఆయన విమర్శించారు.దేశంలో ఉన్న ఎల్ఐసి విమానయానం రైల్వే వ్యవస్థలను ప్రైవేటీకరణ చేసే ఆలోచనలు కేంద్ర ప్రభుత్వం ఉ ందని వారు తెలిపారు భారతదేశం అభివృద్ధిలో వెనకబడి దరిద్రంలో ప్రథమ స్థానంలో ఉందని జెడ్పీ చైర్మన్ తెలిపారుబిజెపి నాయకులు పదేపదే డబల్ ఇంజన్ ప్రభుత్వం కావాలని చెబుతున్నారని బిజెపి డబల్ ఇంజన్ కాదు బొగ్గు ఇంజన్ అని అదే మా టిఆర్ఎస్ ఇంజన్ మెట్రో ఎలక్ట్రికల్ హై స్పీడ్ ఇంజన్ అని తెలిపారు. దేశంలో కెసిఆర్ ప్రభుత్వం అభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. బిజెపి నాయకులు మతాన్ని భావోద్వేగాలను రెచ్చగొట్టి అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మోడీ హైదరాబాదులో బోగస్ మాటలు మాట్లాడి ఢిల్లీ వెళ్లి గ్యాస్ ధరలు పెంచాలని ఇప్పటికే పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగి ప్రజలకు భారంగా మారితే గ్యాస్ ధరలతో సామాన్యులకు మరింత భారంగా మారిందని వారు తెలిపారు. ఎన్నికల్లో నిరుద్యోగులకు కోటి ఉ ద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన బిజెపి హామీ నేటికీ నెరవేర్చలేదని ఆయన ఆరోపించారు.వెంటనే కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ కరులను తగ్గించుకుంటే కేంద్రంలో బిజెపి పతనం తప్పదని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత, ఎంపీపీ మొండెం లలిత వెంకయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తా రు నాగేశ్వరరావు ఆత్మ కమిటీ చైర్మన్ రంగి శెట్టి కోటేశ్వరరావు, రైతుబంధు కన్వీనర్ చావా వేణుబాబు, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కనుమూరు వెంకటేశ్వరరావు మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, శివాలయం చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు, వార్డ్ కౌన్సిలర్లు వైవి అప్పారావు మాధవి ఎర్రగుంట లక్ష్మీ రమేష్, టిఆర్ఎస్ నాయకులు వాసిరెడ్డి నాగేశ్వరరావు కర్నాటి శ్రీను, కొఠారి రాఘవరావు, టిఆర్ఎస్ నియోజకవర్గ యూత్ కన్వీనర్ కోన నరేందర్ రెడ్డి, నల్లమల్ల శ్రీనివాసరావు నంబూరి శ్రీను అబ్బూరి రామన్ గుగులోత్ కృష్ణ, చారి గద్దల నాని గద్దల రాజా తదితరులు పాల్గొన్నారు.

### కోలంకా హై స్కూల్ సమీపంలో దారుణ హత్య..

కాజులూరు :నల్లజర్ల పేకేరు గ్రామానికి చెందిన కడలి రామకృష్ణ (30) హత్యకు గురయ్యారు..నిన్న రాత్రి స్నేహితుల తో కలిసి యానం మద్యం సేపించడానికి వెళ్లి తిరిగి రాలేదు..మిగతా ఇద్దరు పరారు లో ఉ ండగా..నిందితులను గాలించి ఉదయం అరెస్టు చేసి కేసు నమోదు చేసి..మృత దేహాన్ని కాకినాడ జనరల్ ఆసుపత్రి కి తరలించిన గొల్లపాలెం ఎస్ ఐ పవన్ కుమార్...


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | - | మయూర్ సెంటర్ | - | 9160400339 |
| మాలేడు నరేందర్ | - | ఖమ్మం రూరల్ | - | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | - | ఖమ్మం టౌన్ | - | 9948327333 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్య.శ్రీను | - | బోనకల్ | - | 8688810293 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీపట్నం | - | 9618028334 |
| సాయికృష్ణ | - | వైరా | - | 9951486635 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9000178307 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | - | కొడంగల్ | - | 9866027635 |
| టి.సురేష్ చారీ | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| డి.భాస్కర్ | - | బెల్లంపల్లి | - | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - | జన్నారం రూరల్ | - | 9493314399 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| గొడ్లబాబూరావు | - | తల్లాడ | - | 9848236015 |


# కార్యకర్తల సంక్షేమమే ధ్యేయం



ఇబ్రహీంపట్నం జూలై తేదీ 7 ప్రజాపాలన ప్రతినిధి :కార్యకర్తలే పార్టీకి పట్టుగొమ్మలని, వారి సంక్షేమమే ధ్యేయంగా టీఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందని టీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీకి చెందిన మేతరి శంకర్ జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తల కృషి వల్లే పార్టీ నిలబడుతుందని, వారి అభ్యున్నతి కోసం టీఆర్ఎస్ పార్టీ నిరంతరం పాటుపడుతుందన్నారు. కార్యకర్తలకు సంక్షేమ నిధితో పాటు హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం అందిస్తున్న పార్టీ టీఆర్ఎస్ అని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో కార్యకర్తలు మరింత కష్టపడి మరోసారి టీఆర్ ఎస్‌ను అధికారంలోకి తెచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, ఇబ్రహీంపట్నం ఎంపీపీ కృపేశ్, రంగారెడ్డి జిల్లా రైతుబంధు చైర్మన్ వంగేటి లక్ష్మారెడ్డి, టీఆర్ఎస్ తుర్కయంజాల్ మున్సిపల్ అధ్యక్షులు వేముల అమరేందర్‌రెడ్డి, టీఆర్ ఎస్ సీనియర్ నాయకులు కందాడ లక్ష్మారెడ్డి, పుల్లగుర్రం విజయానంద్‌రెడ్డి, కొంతం యాదిరెడ్డి, జొన్నాడ వెంకటరెడ్డి, నల్లవెల్లి కార్తీక్, మస్కు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు పేదరికం అడ్డు కారాదు



కరీంనగర్ జూలై 7 ప్రజాపాలన :ప్రతిభ కల విద్యార్థిని, విద్యార్థులకు పేదరికం అడ్డు కాకుండా ఉండేలా చూడాల్సిన బాధ్యత సమాజం లోని ప్రతీ ఒక్కరిపై ఉందని ఉమ్మడి కరీం నగర్ జిల్లా డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ మామిండ్ల చంద్ర షెఖర్ గౌడ్ అన్నారు. ఈ రోజు ధ్రువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణ కాలని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల లో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ విద్య వల్లనే సమాజంలో సాధికారత లభిస్తుందని కావున ప్రతీ ఒక్కరు ఉన్నత విద్యను అభ్యసించాలని కోరారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలతో పాటు, వివిధ ట్రస్ట్ లు, దాతల సహకారంతో పేద అభ్యర్థులు ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించారు. ఈ సందర్భం గా ధృవ ఫౌండేషన్ ఏటా నిర్వహిస్తున్న ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ధృవ ఫౌండేషన్ చైర్మన్ మల్లేశం, మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, రాజభాను చంద్ర ప్రకాష్, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ, విద్యా కమిటీ చైర్ పర్సన్ స్వరూప, శేఖర్,లింగయ్య, ప్రవీణ్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ సబ్ డివిజన్ ఏర్పాటు పై ప్రజాప్రతినిధుల హర్షం



మల్లాపూర్, జులై07 (ప్రజాపాలన ప్రతినిధి): మండల రైతులు పడుతున్నా ఆవేదన చూసి, ముందుచూపుగా తమ మండలం అభివృద్ధి చెందాలని, రైతులు ఎవరు విద్యుత్ సమస్యలతో ఎలాంటి అవస్థలు పడొద్దని రైతుల కోసం మల్లాపూర్ ప్రజల కోసం, సబ్ విద్యుత్ డివిజన్ నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం స్వాగతిస్తూ మల్లాపూర్ మండల కేంద్రంలో ని భరతమాత విగ్రహం వద్ద గురువారం జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ కటిపెల్లి సరోజన అద్దిరెడ్డి మండల ప్రజాప్రతినిధులు కలిసి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, కొప్పుల ఈశ్వర్, స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు చిత్ర పాతంకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ మండల రైతులకు, ప్రజలకు ఎంతో మేలు చేసే విధంగా విద్యుత్ సబ్ డివిజన్ ఉంటుందని , ఈ నిర్ణయం తీసుకున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ అధ్యక్షులు తోట శ్రీనివాస్, ఎంపిటిసి ఆకుతోట రాజేష్, రైతు వేదిక అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శరత్ గౌడ్, క్యాతం జీవన్ రెడ్డి, బండి లింగస్వామి గౌడ్, ప్రేమ్, పెద్దిరెడ్డి లక్ష్మణ్, డబ్బా రమేష్, క్యాతం సురేష్ , రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు యూనిట్లను త్వరగా పూర్తి చేయాలి: వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ బ్యూరో జూలై 07 ప్రజా పాలన : దళితబంధు యూనిట్లను వేగవంతంగా గ్రౌండింగ్ చేసి శనివారం వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నిఖిల సంబంధిత గ్రౌండింగ్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో గ్రౌండింగ్ అధికారులతో దళిత బంధు పథకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటి వరకు దళిత బంధు పథకం క్రింద మంజూరైన ట్రాన్స్ పోర్ట్, మ్యానుఫ్యాక్చరింగ్, సర్వీస్, రిటైల్ రంగాలలో పాటు పౌల్ట్రీ, డైరీ రంగాలలోని యూనిట్ లను ఏలాంటి పెండింగ్ లేకుండా అన్ని యూనిట్లను ఈ శనివారం వరకు గ్రౌండింగ్ పనులను పూర్తి చేసి అట్టి వివరాలు ఆన్ లైన్ లో పొందు పర్చాలన్నారు. ఈ సమావేశంలో యస్సి కార్పొరేషన్ ఇడి బాబు మోజెస్, డి ఆర్ డి ఓ కృష్ణన్, జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, డిప్యూటీ సీఈఓ సుభాషిణి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి అనీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలోని మెంఫిస్ పట్టణంలో ఆధునిక వ్యవసాయ పద్ధతుల పరిశీలన



వికారాబాద్ బ్యూరో జూలై 07 ప్రజా పాలన : అమెరికాలోని మెంఫిస్ పట్టణంలో కాటన్ జిమ్మింగ్ మిల్లు యంత్రాల పరిశీలన, సింగిల్ హెల్త్ కాటన్ పంట పరిశీలన, వ్యవసాయ యాంత్రీకరణ మరియు యంత్రాల పరిశీలన చేస్తున్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు నిరంజన్ రెడ్డి, వికారాబాద్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్ర కుమార్, పెద్ది సుదర్శన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సాయం అందించిన బి పి నాయక్ కు అభినందనలు తెలిపిన ముస్లిం సోదరులు




బోనకల్, జులై 8 ప్రజా పాలన ప్రతినిధి: బీజేపీ యువనేత బీపీ నాయక్ మండల పరిధిలోని గోవిందపురం(ఎల్) మసీదు నిర్మాణానికి ముస్లిం సోదరులుకు అండగా నిలిచి ఆర్థిక సాయాన్ని అందించారు. బుధవారం రాత్రి ఏర్పాటుచేసిన ముస్లిం సోదరుల ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న యువనేత బీపీ నాయక్ మాట్లాడుతూ గ్రామంలో చక్కని ఆహ్లాద వాతావరణం లో మసీదు కట్టడాన్ని నిర్మిస్తున్నందుకు కమిటీ వారికి, గ్రామస్తులకు అభినందనలు తెలిపారు. ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని యజ్ఞంగా తీసుకున్న ముస్లిం సోదరులు, ముఖ్యంగా కమిటీ సంకల్పశక్తిని కొనియాడారు. ఈ స్థలం నుండి సమాజానికి మంచిని, సత్ప్రవర్తనను నేర్పాలని సూచించారు. అనంతరం యువ మోర్చా మండల అధ్యక్షులు కాలసాని పరశురామ్, సేవాలాల్ సమితి ఉపాధ్యక్షుడు భూక్య రమేష్ నాయక్ లు మాట్లాడుతూ మసీదు నిర్మాణానికి నిధులు సరిపోక ఆపదలో ఉన్న ముస్లిం సోదరులు వారు తమని సంప్రదించగా యువనేత బీపీ నాయక్ దృష్టికి తీసుకువెళ్లామని, యువనేత హామీ ఇచ్చిన అతికొద్ది రోజుల్లోనే ఆర్థిక సహాయాన్ని అందించారు. ముస్లిం సోదరులు వారికి ఎంతో రుణపడి ఉంటామని అన్నారు. కులమతాలకు అతీతంగా గుడి -బడి అనే నినాదం ఆర్థిక సాయం అందిస్తున్న బీపీ నాయక్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిషోర్, సైదులు, రంజాన్ సాహెబ్ , పెంటు సాహెబ్, మదర్, సాజని మియా, సైదులు అక్కబర్, ముస్లిం సోదరులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తాం



ఇబ్రహీంపట్నం జూలై 7 ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు చేపట్టి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా గురువారం ఉదయం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లి ప్రత్యేక శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చిలుక మధుసూదన్ రెడ్డి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కొండ్రు ప్రవీణ్, మెరుగు రమేష్ రెడ్డి, కిరణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.


## తెలంగాణ ఉద్యమ కారుడు గుంజపడుగు జన్మదిన వేడుకలు...



కరీంనగర్ జూలై 7 ప్రజాపాలన :తెలంగాణ ఉద్యమకారుడు, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్ జన్మదినవేడుకలు స్థానిక తారక హోటల్లో ఘనంగా జరిగాయి. ఈ జన్మదిన వేడుకలలో నగర మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ గారు, మాజీ కార్పోరేటర్లు సాదవేణి శ్రీనివాస్, కన్న కిష్ణ పాల్గొని ఆత్మీయ సన్మానం చేసి జన్మదిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గాడిచర్ల కొమరయ్య, సుడ డైరెక్టర్ తోట మదు, మన్నెంపల్లి ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్, తెలంగాణ ఉద్యమకారుడు ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కెమసారం తిరుపతి, రజక సంఘం ప్రధాన కార్యదర్శి కుమార్, సిరిసిల్ల గ్రంథాలయం డైరెక్టర్ మల్లెంకి శ్రీనివాస్, కరీంనగర్ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి సింగిరాల వెంకటస్వామి, నాయకులు శ్రీరాముల వేంకటేశ్వర్లు, గర్శకుర్తి రాజశేఖర్, ప్యాట సురేష్, ఠాగూర్ సాయిసింగ్, రకేష్ మింటు, సాదవేణి వినయ్, మునీంద్రా, వినిత్ తదితరులు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..

## సామాజిక పరిణామాలు 1970-74



**బిఎస్. రాములు**
**సామాజిక వేత్త**
**బిసి కమీషన్ మాజీ ఛైర్మన్**

సుప్రసిద్ధ గాయకుడు ఘంటసాల 1974 ఫిబ్రవరి 11వ తేదీన మరణించారు. ఈ సందర్భంగా మేము సంతాప సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.

భారతదేశ వ్యాప్తంగా ప్రభావం వేసిన విద్యార్థుల ఉద్యమం 18 మార్చి 1974లో బిహార్‌లో సోషలిస్టు పార్టీ నాయకుడు లోక్‌నాయక్ జయప్రకాష్ నాయకత్వంలో అసమర్ధ పాలన, అవినీతి వ్యతిరేక ఉద్యమం ప్రారంభమైంది.

1974 మే 8న జార్జి ఫెర్నాండేజ్ నాయకత్వంలో దేశ వ్యాప్తంగా రైల్వే సమ్మె జరిగింది. పదిహేడు లక్షలమంది రైల్వే ఉద్యోగులు ఈ సమ్మెలో పాల్గొన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద సమ్మె. 20 రోజుల పాటు ఈ సమ్మె సాగి 1974 మే 27వ తేదీన సమ్మె విరమించడం జరిగింది. ఈ సమ్మె కాలంలోనే మే 18వ తేదీన బుద్ధుడు నవ్వాడు అనే పేరుతో రాజస్థాన్‌లోని థార్ ఎడారిలో భారతదేశం మొదటిసారిగా అను బాంబును పరీక్షించింది.

1974లో బీఓఎల్ పరీక్షకు హాజరు లేదని, రెగ్యులర్ స్టూడెంట్‌గా పంపడానికి ప్రిన్సిపాల్ నిరాకరించాడు. ఈ విషయంపై అందరం సమ్మె చేశాము. నేను బొజ్జా శంకర్ తదితరులం ప్రైవేటు క్యాండెట్‌లుగా ఫీజు కట్టాము. 1974 మార్చి, ఏప్రిల్‌లో పరీక్షలు జరిగాయి. ఈ సారి ఉస్మానియా యూనివర్శిటీ పరిధిలో బీఓఎల్ రాయడం జరిగింది. ఎగ్జామినేషన్ సెంటర్ విద్యానగర్ మెయిన్ రోడ్డులోని హిందీ మహావిద్యాలయలో పడింది. ఆ భవనం అప్పుడప్పుడే కట్టిన కొత్త భవనం. అక్కడనుండి నడుచుకుంటూ బాగ్‌లింగంపల్లి మీదుగా చిక్కడపల్లి కూరగాయల మార్కెట్‌లో కిరాయికి ఉన్న బాల్య స్నేహితుడు దాసరి రామస్వామి, సరోజల ఇంటికి వెళ్లేవాడిని. వారు ఉండేది ఒకే గది అందులోనే అందరం సర్దుకున్నాము. వారింట్లోనే వసతి భోజనం. రామస్వామికి 1972లో నాకన్నా యేడాది ముందే పైడిమడుగులోనే పెద్దోళ్ళ చిన్న సరోజతో పెళ్లి అయింది. అలా పాత బంధుత్వంతోపాటు క్లాస్‌మేట్ కావడంతో కొత్త బంధుత్వం కలిసి వచ్చింది.

బీఓఎల్ ఎగ్జామినేషన్ సెంటర్ అయిన హిందీ మహావిద్యాలయం నుండి బాగ్‌లింగంపల్లి మీదుగా చిక్కడపల్లికి వెళ్ళేటప్పుడు చాలా భయమయ్యేది. ఇప్పుడు బాగ్‌లింగంపల్లి హౌసింగ్‌బోర్డు కాలనీ ఉన్న స్థలంలో అన్ని చింతలు ఉండేవి. చింతలు కిందుగా పట్టపగలే చీకటిగా ఉండేది. ఆ చింతల మీదుగా చిక్కడపల్లి చేరడం పరీక్షలు రాసేటప్పుడు అలా నడుచుకుంటూ వెళ్ళి నడుచుకుంటూ వచ్చేవాడిని. మొదటి పేపరు ఇంగ్లీషు అలా నడిచివచ్చిన చెమట, అంతా కొత్త కొత్త అలసట. ఎండకు నడిచిరావడం వంటి వాటితో ప్రశ్నాపత్రం చూడగానే నేను చదువుకున్నదంతా మరిచిపోయినట్లయిపోయింది. కళ్లు బైర్లు కమ్మాయి. రాసింది ఏదో రాద్దామని అనిపించింది గానీ, రాస్తే తక్కువ మార్కులు వస్తాయి. ఫెయిలయ్యానని పేరు. అందుకని హాల్ టికెట్ నెంబరు వేసి ఏమీ రాయకుండా రెండున్నర గంటలు కూర్చుని ఆన్సర్ పేపరు ఇచ్చేసి వచ్చేశాను. ఆ తర్వాత మిగతా పేపర్లన్నీ చక్కగా రాశాను. పాఠ్య పుస్తకాలు లేకపోయినా, బీడీల కంపెనీ నడిపిస్తూ, డైలీ పేపర్లు పంచుతూ, స్వంతంగా ధర్మపురిలో వండుకొని తినుకుంటూ, కాలేజీలో విన్నకాడికి, దోస్తులతో కలిసి చదువుకున్నకాడికి, జ్ఞాపకం ఉన్నమేరకు రాస్తే చాలా చక్కని మార్కులు వచ్చాయి. కొద్ది మార్కుల తక్కువతో సెకండ్ క్లాస్ మార్కులు వచ్చాయి. అయితే ఇంగ్లీషు పేపరు రాయలేదు కనుక పాస్ కాలేదు. ఆ తర్వాత ఎప్పుడో ఎలుగందులలో ఉద్యోగం చేస్తున్నప్పుడు ఎలుగందులకు మా జూనియర్ ఖాసిం రజాక్ తెలుగు పండిట్‌గా ఉద్యోగంలో చేరినప్పుడు పట్టుబట్టి ఆ మిగతా పరీక్ష రాయడానికి పురికొల్పాడు. అలా ఇంగ్లీషు కాకుండా, హిందీ తీసుకుని పరీక్ష రాసి డీఓఎల్ పాసయ్యాను. ఆ తర్వాత 1979–80లలో వరంగల్ బీఈడి కాలేజీలో తెలుగు పండిట్ ట్రైనింగ్ చేశాను. అదంతా మరోసారి వివరంగా రాస్తాను.

నా పెళ్లి అయిన తర్వాత యేడాదికి మా రెండవ బామ్మర్ది డా॥ చెన్నా శంకర్ పెండ్లి జరిగింది. 12 ఏప్రిల్ 1974లో జగిత్యాలలో జరిగింది. శ్యామలకు అప్పుడు ఏడో నెల. ఇంటికి పెద్ద ఆడబిడ్డ కావడంతో చాలా గౌరవాలు పొందింది.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

# కార్పోరేట్ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి మల్లేశం**



వికారాబాద్ బ్యూరో జూలై 07 ప్రజా పాలన : 2022 – 2023 విద్యా సంవత్సరమునకు గాను ఇంటర్మీడియట్ లో ఉచిత విద్యనభ్యసించుట కొరకు కార్పోరేట్ కళాశాలలో ప్రవేశానికి ఎస్.సి. ఎస్.టి, బి.సి, మరియు మైనారిటీ విద్యార్థుల నుండి ఈ నెల 8 నుండి ఆన్ లైన్ లో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి మల్లేశం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాలం ద్వారా https://telanganaepass.cgg.gov.in ఈ నెల 08 నుండి 20 వరకు సంబంధిత ధృవ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలనిఅయన తెలియజేసినారు. ఈ అవకాశం మే, 2022 లో పదవ తరగతిలో ఉత్తీర్ణులు అయి జిపిఎ 7.0 ఆ పైన సాధించిన విద్యార్థులకు మాత్రమే అర్హత ఉంటుందన్నారు. ఇట్టి కార్పోరేట్ కళాశాలలో ప్రవేశానికి ప్రభుత్వ పాఠశాలలు, జిల్లా పరిషత్ పాఠశాలలు తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాలలు, ఎయిడెడ్ పాఠశాలలు, బెస్ట్ అవైలబుల్ పాఠశాలలు, నవోదయ పాఠశాలలు, తెలంగాణ ఆదర్శ పాఠశాలలు, మరియు కస్తుర్బా పాఠశాలలో చదివిన విద్యార్థులు మాత్రమే అర్హులు. కావున విద్యార్థిని / విద్యార్థులు పైన తెలిపిన ప్రకారము ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా వారి వారి పేర్లు తక్షణమే నమోదు చేసుకోగలరని సూచించారు.

# పెరుగుతున్న దొంగతనాలు

తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి :తాండూర్ నియోజకవర్గంలో సెల్ మొబైల్ ఫోన్ దొంగతనాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి.దొంగతనాలు విపరీతంగా పెరిగిపోతున్న పోలీసులు పట్టించుకోకపోవడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు .సెల్ దొంగతనాలు విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయి. కనీసం పోలీసు అనుమానితులను కూడా ప్రశ్నించడం లేదు సెల్ ఫోన్ ట్రాకింగ్ పేరుతో బాధ్యత నుండి తప్పుకుంటున్నట్లు తెలుస్తోంది విచ్చలవిడిగా జరుగుతున్నాయి. చేతులెత్తేస్తున్నారు. సెల్ ఫోన్ లో పట్టుకోవడం మా పని కాదన్నట్లు వివరించడంతో ఇతర దొంగతనాలు పెరిగిపోతున్నాయి. ఇటీవల తాండూరు పట్టణంలో సెల్ ఫోన్ దొంగలు ఏకంగా దుకాణంలో చేశారు బస్టాండ్లలో రైల్వే స్టేషన్లో పెరిగిపోతున్నాయి. సెల్ ఫోన్లు పెరిగిపోవడంతో దరఖాస్తులు తీసుకొని పంపిస్తున్నారు. సెల్ ఫోన్ మొబైల్ ఫోన్ లో దొంగతనం చేస్తే ఏమి కాదు అన్న భావన దొంగ లలో నెలకొంది దొంగలు లో ఉండడంతో మొబైల్ షాప్ లో దొంగతనం చేస్తున్నారు .కనీసం పోలీసులు సెల్ వాడకం దారులకు సెల్ ఎక్కడ కొన్నావ్ అని ప్రశ్నించిన తగ్గే అవకాశం ఉన్నా ఎక్కడా కూడా ప్రశ్నించడం లేదు. ట్రాకింగ్ ట్రాకింగ్ చేస్తున్నామనే పేరుతో ఒక కానిస్టేబుల్ కు బాధ్యతలు అప్పగించి ఎస్ఐలుపట్టించుకోవడం లేదు.

# మసీదు నిర్మాణానికి బీజేపీ యువనేత బీపీ నాయక్ ఆర్థిక సాయం

**ఉద్యమ పందాలో అలుపెరగని యోధుడు కృష్ణ మాదిగ: సాల్మన్**



బోనకల్ జులై 8 ప్రజా పాలన ప్రతినిధి:దళిత సామాజిక న్యాయం కోసం దళితుల ఉన్నతి కోసం నిరంతరము పాటుపడుతూన్న దళిత బాంధవుడు కృష్ణ మాదిగని, 28 సంవత్సరాల ఉద్యమ పంధాలో అలుపెరగని యోధునిలా పేద ప్రజల సమస్యల పరిష్కారమే ఊపిరిగా రాష్ట్రవ్యాప్తంగా దళితులకు రిజర్వేషన్ లో ఎ బి సి డి వర్గీకరణ ద్వారానే సామజిక న్యాయం జరుగుతుందని తపనతో దళితులను సమాయత్త పరిచిన మేధావి అని తోటపల్లి సాల్మన్ అన్నారు. గురువారం మండల పరిధిలో కలకోట బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కృష్ణ మాదిగ జన్మదిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వేషన్ కొన్ని వర్గాల వారే అనుభవిస్తుంటే దళితుల్లో కొన్నివర్గాలు అణగారిన స్థితిలో ఉంటున్నామని,వాస్తవ పరిస్థితిని గుర్తించి సామజిక సమర శంఖము ఊది ఉద్యమాన్ని ఉవ్వెత్తున రగిలించి ఆనాటి నుండి నేటి వరకు ప్రభుత్వాల పెద్దల మీద ఒత్తిడి పెంచుతూ ఏబీసీడీ వర్గీకరణ కోసం నిరంతరం పనిచేస్తున్న ప్రజా చైతన్య మూర్తి ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి ఆద్యుడు మందా కృష్ణ మాదిగ అని గుర్తు చేశారు. ఇదే రోజు ఈర్లమూడి గ్రామాన మొదలైన ఉద్యమం నేడు రాష్ట్రమంతా వ్యాపించి దళితులకు గౌరవాన్ని పెంచిందని అన్నారు. కృష్ణ మాదిగ ఉద్యమ స్ఫూర్తివల్ల, వికలాంగులకు పెన్షన్, చిన్నపిల్లలకు గుండె అపరషన్స్, పేదలకు ఆరోగ్యశ్రీ పథకం రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం కల్పించిందన్నారు.ఈ సందర్భంగా వికలాంగులకు నూతన వస్త్రములు బహుకరించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు చిలక నాగరాజు, మండల గౌరవ సలహాదారు తోటపల్లి సాల్మన్,గ్రామ పెద్దలు యంగల కృష్ణ,తోటపల్లి శ్రీను, బరుగుల వెంకటేశ్వర్లు జాషువా, పాల్గొన్నారు.


# వంట గ్యాస్ ధరలు సామాన్యులను పస్తులుంచడం బాదాకరం

**పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని టీఆర్ఎస్ ఆందోళన**



కరీంనగర్ జూలై 7 ప్రజాపాలన ప్రతినిధి :కేంద్ర ప్రభుత్వం పెంచిన నిత్యవసర వస్తువులు, గ్యాస్ ధర పెంపును నిరసిస్తూ కరీంనగర్లోని తెలంగాణ చౌక్ లో టిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన నేతలు మహిళలు పెద్ద ఎత్తున నిరసనకున దిగారు.గ్యాస్ సిలిండర్ల ప్రదర్శనలతోమహిళలు,నేతలు ధర్నా నిర్వహించారు. సుడా ఛైర్మన్,టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామక్రిష్ణారావు ఈ సందర్భంగా మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరలు విపరీంగా సామాన్య, మద్య తరగతి ప్రజలు నడ్డి విరిచిందన్నారు. దేశ ప్రజల్లో భాగస్వామి కాకుండా నియంత పాలన చేస్తుందని పురాణ రోజుల్లో ప్రజలు అడవికి వెళ్లి కట్టెలు తీసుకువచ్చి వంట చేసుకునే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలతో మళ్ళీ దేశ ప్రజలను 20, 30 సంవత్సరాల వెనుకకు నట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం నిత్యాసర వస్తువులో ఒకటైన గ్యాస్ ధరలను భేషరత్ గా నియంత్రించి దేశ మహిళలకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ వెంటనే క్షమాపణ చెప్పాలనిలేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలియ జేస్తామని ఆయన హెచ్చరించారు. నగర మేయర్ సునిల్ రావు మాట్లాడుతూ కేంద్రం పెంచిన వంట గ్యాస్ కో ప్రజలు ఉపవాసాలను చవి చూస్తున్నారు. గడిచిన ఆరు నెలల్లోనే కేంద్ర ప్రభుత్వం మూడు సార్లు గ్యాస్ ధరలు పెంచి సామాన్య,మద్య తరగతి ప్రజలను పొయ్యిలను వెలిగించు కోకుండా చేసిందన్నారు.మాజీ ఎమ్మెల్సీ, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారదాసు లక్ష్మణ్ రావు, నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప హారిశంకర్ , కొత్తపల్లి మున్సిపల్ ఛైర్మన్ రుద్ర రాజు, టిఆర్ఎస్వి జిల్లా కో–ఆర్డినేటర్ పొన్నం అనీల్ గౌడ్, ఈ కార్యక్రమంలో నగర కార్పొరేటర్లు, సుడా సభ్యులు, మహిళలు, టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన సిలిండర్ ధరలు వెంటనేతగ్గించాలని కోరుట్ల టిఆర్ఎస్ పార్టీ ధర్నా



కోరుట్ల, జూలై 07 ( ప్రజాపాలన ప్రతినిధి ): కేంద్ర ప్రభుత్వం పెంచిన సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని అవలంబిస్తున్న మొండి వైఖరి విధానాలను విరమించుకోవాలని కోరుట్ల పట్టణంలోని బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తాలో సిలిండర్లతో నిరసన ధర్నా కార్యక్రమాన్ని చేసిన కోరుట్ల మండలం టిఆర్ఎస్ పార్టీ నాయకులు.ఈ ధర్నా కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ అన్నం లావణ్య అనిల్ , ఎంపీపీ తోట నారాయణ, వైస్ ఛైర్మన్ గడ్డమీద పవన్, రైతు సమితి జిల్లా అధ్యక్షులు చీటీ వెంకటరావు, కోరుట్ల పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్, మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్, కోరుట్ల పట్టణ టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి గుడ్ల మనోహర్, మార్కెట్ కమిటీ సభ్యులు, ఏఎంసి,ఛైర్మన్,మరియు ఇతర కౌన్సిలర్లు,సర్పంచులు, ఉపసర్పంచ్లు, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు, మండల ముఖ్య పార్టీ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 9న తమ కుల ప్రజాప్రతినిధులను సన్మానించునున్న తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం...



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):నూతనంగా నియమితులైన తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కమిటీ వారి ఆధ్వర్యంలో తమ కులానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ప్రజాప్రతినిధులనుకాచిగూడ లోని మ్యాడం అంజయ్య హాల్ లో సన్మానించునున్నట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు.ఈ సందర్బంగా సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశం లో మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ఈ నెల 9 న నిర్వహించనున్న సన్మాన సభలో పార్టీలకు అతీతంగా తమ కుల ప్రజాప్రతినిధులను సన్మానిస్తూ,తమ కుల సమస్యల పరిష్కారానికి చర్చించనున్నట్లు, మున్నూరు కాపులకు పది ఎకరాల స్థలం,20 కోట్ల రూపాయలతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్న డిమాండ్ తో పాటు జనరల్ బాడీ తీసుకున్న నిర్ణయాలను సభ ముందుంచనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు మనికొండ వెంకటేశ్వర రావు,మంగళారపు లక్ష్మణ్, లింగిశెట్టి హన్మంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు: ఎమ్మార్పీస్ జిల్లా కన్వీనర్ సునీల్



మధిర జూలై 7 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మదకృష్ణ మాది 58వ జన్మదిన వేడుకలు ఎమ్మార్పీఎస్ 28వ ఆవిర్భావ దినోత్సవం దినోత్సవ వేడుకలు ఘనంగా మధిర ఆర్కే ఫౌండేషన్ అనాధాశ్రమంలోని అన్నదాన కార్యక్రమం వసంతమ సేవాసదనంలో కేక్ కట్ చేసి అక్కడ ఉన్న మానసిక వికలాంగులకు అన్నదానం చేశారు ఈ కార్యక్రమంలో ఉద్దేశించి జిల్లా కన్వీనర్ సునీల్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ దేంగా ఉద్యమం బిజెపి ప్రభుత్వంతో మరో ఉద్యమానికి సిద్ధం కావాలని అన్ని కులాలకు సంక్షేమ పథకాలు సాధించిన చరిత్ర కృష్ణమాది కి ఉందని ఎమ్మార్పీఎస్ ఉందని ఆరోగ్యశ్రీ పథకం వృద్ధులకు వితంతువులకు పింఛను వికలాంగులకు పింఛన్లు అలాగే ఎన్నో సంక్షేమ పథకాలు సాధించిన చరిత్ర ఎమ్మార్పీఎస్ ఉందని కచ్చితంగా మాదిగల ఆకాంక్షైన వర్గీకరణ సాధించి తీరుతామని దానికి నిదర్శనం మొన్న బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశంలో మాదిగల నిరసన ఏ స్థాయిలో ఉందో సమాజానికి తెలుసని అవసరమైతే చర్యకు పతి చర్యకు మేము సిద్ధమని బిజెపి ప్రతనమే ధ్యేయంగా మాదిగల ఉద్యమం ఉంటుందని సునీల్ మాదిగ మాట్లాడటం జరిగింది ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి నాయకులు కూరపాటి ప్రభాకర్ మాదిగ మేకల రమేష్ మాదిగ గట్టి గుండె కిషోర్ మాదిగ బలవంతపు నరసింహులు మాదిగ వేల్పుల పవన్ మాదిగ కూరపాటి రామారావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర కూరగాయల మార్కెట్ మినీ రైతు బజార్ ప్రారంభోత్సవం



మధిర జులై 7 ప్రజాపాలన ప్రతినిధి :మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు శ్రీ వెంకటేశ్వర కూరగాయల మార్కెట్ అఖిలపక్షం నాయకులు తో మధిర పట్టణంలో కాంగ్రెస్ ఆఫీసు ఎదురుగా లిశ్రీ వెంకటేశ్వర కూరగాయల మార్కెట్ మినీ రైతుబజార్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు లిడాక్టర్ వాసిరెడ్డి రామనాథంలి ప్రారంభోత్సవం చేశారు అనంతరం ఈ సందర్భంగ్గా మాట్లాడుతూ వారు నూతనంగా ఏర్పాటు చేసుకున్న రైతు బజారు ప్రజలకు అందుబాటులో ఉందని దీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారికి అండగా ఉండాలనికోరారు నూతనంగా పెట్టుకున్న కూరగాయల మార్కెట్ అభివృద్ధి పదంలో ఉండాలని తెలిపారుఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లిసూరం శెట్టి కిషోర్‌లి మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిమిరియాల వెంకటరమణ గుప్తాలి మునిసిపల్ కౌన్సిలర్ లిమునుగోటి వెంకటేశ్వరరావులి సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి లిబెజవాడ రవిబాబులి సీపీఎం పార్టీ నాయకులు లిఫణిం ద్రకుమారిలి మరియు వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు

# వెంకటేశ్వరరావు సేవలు అభినందనీయం: సొసైటీ ఛైర్మన్ ప్రదీప్ రెడ్డి



తల్లాడ, జులై 7 (ప్రజాపాలన న్యూస్): బ్యాంకు ఉద్యోగిగా పని చేస్తూ ప్రజలకు అనేక సేవలందించిన వెంకటేశ్వరరావు సేవలు అభినందనీయమని కుర్నవల్లి సహకార సొసైటీ ఛైర్మన్ ఐలూరి ప్రదీప్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఐలూరి లక్ష్మి కొనియాడారు. కుర్నవల్లి ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు లో క్యాషియర్ గా పని చేస్తూ పదోన్నతిపై అసిస్టెంట్ మేనేజర్ గా తమిళనాడు వెళ్తున్న అరిగెల సాయి వెంకటేశ్వరరావును గురువారం వారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడు సంవత్సరాలుగా కుర్నవల్లి ఐఓబిలో ఖాతాదారులకు మంచి సేవలు అందించి ప్రజల మన్నలన పొందారన్నారు. అనంతరం అయిలూరి చిన్నకృష్ణా రెడ్డి, అయిలూరిశేషి రెడ్డి, రామ సత్యనారాయణ రెడ్డి , కట్ట కృష్ణారావులు శాలువాలు పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ సిలీవేరు రాంబాబు, అయిలూరి కృష్ణారెడ్డి గుర్రాల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

# విశాఖలో 'ఖుషీ'..సెంటిమెంట్ గానా శివ?



విజయ్ దేవరకొండ కథానాయకుడిగా శివ నిర్వాణ దర్శకత్వంలో 'ఖుషీ' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కశ్మీర్..హైదరాబాద్ లో రెండు షెడ్యూళ్ల చిత్రీకరణ పూర్తయింది. దీనిలో భాగంగా సామ్ - విజయ్ సహా ప్రధాన తారాణపై ఒకీలక సన్నివేశాలు షూట్ చేసారు. కశ్మీర్ షెడ్యూల్లో జంటపై కొన్ని రొమాంటిక్ సన్నివేశాలు చిత్రీకరించారు.సినిమాలో ఆ సన్నివేశాలు ఆద్యంతం యువతని ఆకట్టుకునేలా? ఉంటాయని తెలుస్తోంది. శివ మార్క్ లవ్ బుల్ ఎంటర్ టైనర్ గా తెరకెక్కుతోన్న 'ఖుషీ' తాజాగా తదుపరి షెడ్యూల్ కి రెడీ అవుతోంది. దీనిలో భాగంగా విశాఖలో కీలక షెడ్యూల్ ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ షెడ్యూల్ లో సామ్-విజయ్ పై ఓ రొమాంటిక్ విరహగీతాన్ని తెరకెక్కించనున్నట్లు తెలిసింది.విశాఖ బీచ్ అందాలు సహా పరిసర ప్రాంతాల్లో ఆ పాట చిత్రీకరణ సాగుతుందని సమాచారం. పాటలో రొమాంటిక్ సన్నివేశాల్లో నాయకా-నాయికలు రియలిస్టిక్ గానే రొమాన్స్ పండిచనున్నారని తెలుస్తుంది. సన్నివేశం పండాలంటే? రియాల్టీ తప్పని సరిలో భాగంగా శివ క్రియేటివిటీకి అనుగుణంగానే సన్నివేశాలుంటాయని తెలుస్తోంది.ఇక విశాఖలో షూటింగ్ అంటే శివ కి ఎంతో ప్రత్యేకం. ఆయన ప్రతీ సినిమాలో ఓ షెడ్యూల్ తప్పనిసరిగా విశాఖలో ప్లాన్ చేస్తుంటారు. ఆయన గత సినిమాలు 'నిన్నుకోరి'..'మజిలీ' షూటింగ్ ఎక్కువ భాగం దాదాపు విశాఖలోనే జరిగింది. ఆ రెండు సినిమాలు పెద్ద విజయం సాధించాయి. ఇప్పుడు మరోసారి అదే సెంటిమెంట్ గా 'ఖుషీ' ఓ షెడ్యూల్ని విశాఖలో చేస్తున్నారు. సినిమాలో ఈ సన్నివేశాలు..పాట హైలైట్ గా ఉంటుందని సమాచారం.ఆ రకంగా విశాఖ సెంటిమెంట్ తో పాటు.. సొంత జిల్లా ప్రాధాన్యతని శివ చాటుతున్నాడు శివ. ఆయన స్వస్థలం విశాఖ అన్న సంగతి తెలిసిందే. డైరెక్టర్ కాకముందు బీఈడీ చేసి విశాఖ స్కూల్లో పాఠాలు చెప్పిన మాష్టారు దర్శకుడిగా మారిన తర్వాత టీచర్ వృత్తికి దూరమయ్యాడు.తనలో ఆ ఫ్యాషన్ ని 'నిన్నుకోరి' చిత్రంలో ఓ సన్నివేశంలో నాని ని ట్యూషన్ మాష్టారు చూపించారు. అలా డెబ్యూమూవీతోనే టీచర్ వృత్తిపై తన ఫ్యాషన్ చాటుకున్నాడు. సినిమాల్లోకి వచ్చిన తర్వాత విశాఖపై తన ప్రేమని ఇలా షూట్ రూపంలో చాటుతున్నాడు.


# యంగ్ హీరో 'సమ్మతమే' ఓటీటీ అలర్ట్




యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నటించిన సమ్మతమే సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే. చిన్న సినిమాగా రూపొందిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద కమర్షియల్ గా సో సో అన్నట్లుగానే నడిచింది.కిరణ్ అబ్బవరం మరియు ఛాందిని చౌదరి జంటగా తెరకెక్కిన ఈ సినిమా కు పోటీగా పలు సినిమాలు రావడం వల్ల కూడా బాక్సాఫీస్ వద్ద సందడి చేయలేక పోయిందనే టాక్ ఉంది.ఈమధ్య కాలంలో బాక్సాఫీస్ సందడి చేయలేక పోయినా కూడా ఓటీటీ లో విడుదల అవుతూ హడావిడి చేస్తున్నాయి. కనుక ఈ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ కోసం ఒక వర్గం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకు ఓటీటీ లో సమ్మోహనం సినిమా యొక్క స్ట్రీమింగ్ తేదీపై క్లారిటీ వచ్చింది.ఈ సినిమా ను ఆహా ఓటీటీ వారు కొనుగోలు చేసినట్లుగా తెలుస్తోంది. బాక్సాఫీస్ వద్ద పెద్దగా సందడి చేయలేక పోయినా కూడా ఖచ్చితంగా ఓటీటీ ప్రేక్షకులను ఎంటర్ టైన్ చేయడం ఖాయం అన్నట్లుగా వారు నమ్మకంతో ఉన్నట్లుగా తెలుస్తోంది.ఆహా టీమ్ ఈ సినిమా ను జూలై 15వ తారీకున స్ట్రీమింగ్ చేసేందుకు సిద్ధం అన్నట్లుగా అధికారికంగా ప్రకటన వచ్చింది. ఆహా వారు ఏరి కోరి.. చాలా విభిన్నమైన సినిమాలను మాత్రమే స్ట్రీమింగ్ చేస్తూ ఉంటారు. కనుక ఈ సినిమా తప్పకుండా మంచి టాక్ ను దక్కించుకుని ఆకట్టుకుంటుందనే నమ్మకం వ్యక్తం అవుతోంది.

# పురుషుల ప్రపంచంలో ధీరవనిత!

దిగ్రేట్ డైరెక్టర్ మణిరత్నం తన డ్రీమ్ ప్రాజెక్ట్ గా తెరపైకి తీసుకొస్తున్న భారీ పీరియాడికల్ మూవీ 'పొన్నియిన్ సెల్వన్'. గత కొంత కాలంగా ఈ పీరియాడికల్ డ్రామాని తెరపైకి తీసుకురావాలని విశ్వప్రయత్నాలు చేసిన మణిరత్రం ఎట్టకేలకు లైకా ప్రొడక్షన్స్ ముందుకు రావడంతో ఈ భారీ ప్రాజెక్ట్ ని పట్టాలెక్కించారు. విక్రమ్ ఆదిత్య కరికాళన్ గా కీలక పాత్రలో నటిస్తున్న ఈ మూవీని దాదాపు 500 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కిస్తున్నారు. రెండు భాగాలుగా ఈ మూవీని రూపొందిస్తున్నారు.అందులో పార్ట్ 1 - 1 గా సెప్టెంబర్ 30న ప్రపంచ వ్యాప్తంగా ఐదు భాషల్లో విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు. పాన్ ఇండియా మూవీగా భారీ స్థాయిలో రిలీజ్ కు ప్లాన్ చేస్తున్నారు. సినిమా రిలీజ్ కు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో చిత్ర బృందం ఈ పీరియాడికల్ మూవీలోని కీలక పాత్రలని పరిచయం చేయడం మొదలు పెట్టింది. ముందుగా కీలక పాత్రలో నటిస్తున్న విక్రమ్ క్యారెక్టర్ కు సంబంధించిన లుక్ ని విడుదల చేసింది.సినిమాలో విక్రమ్ ఆదిత్య కరికాళన్ గా వైల్డ్ టైగర్ గా కనిపించబోతున్నారు. ఛోళ ఎంపైర్ కింగ్ గా విక్రమ్ కనిపించబోతున్నారు. ఆయనకు అత్యంత సన్నిహితుడిగా వందియదేవుడి పాత్రలో కార్తి కనిపించబోతున్నారు.ఈ రెండు పాత్రలకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ లని విడుదల చేశారు. తాజాగా ఐశ్వర్యరాయ్ పాత్రకు సంబంధించిన టుక్ ని రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. అందంగా కనిపించే ఈ యువతి ప్రతీకారానికి ప్రతిరూపం అంటూ ఐష్ పాత్రని పరిచయం చేశారు.తాజాగా గురువారం త్రిష పాత్ర ఫస్ట్ లుక్ ని విడుదల చేశారు. ఈ మూవీలో త్రిష యువరాణి కుందవాయిగా నటిస్తోంది. పురుషుల మధ్య ధైర్య సాహసాలు గల యువతిగా త్రిష పాత్ర వుంటుందని తెలుస్తోంది.అంతే కాకుండా ఈ పాత్రతో త్రిష .. హీరో కార్తికి జోడీగా వందియదేవుడి పట్టపురాణిగా కనిపించనుంది. యువరాణి లుక్ లో కనిపిస్తున్న త్రిష లుక్ ని విడుదల చేసిన మేకర్స్ దీనికి ఆసక్తికరమైన క్యాప్షన్ ని జత చేశారు. 'పురుషుల ప్రపంచంలో ధైర్యం ఉన్న స్త్రీ.. యువరాణి కుదవాయిని పరిచయం చేస్తున్నాం' అంటూ ట్వీట్ చేశారు.




# లెజెండ్ తో పాన్ ఇండియా పోటీలో బిజినెస్ మ్యాన్!



వ్యాపార వేత్తలు హీరోలగా మారడం అనేది చాలా రేర్ గా జరుగుతుంది. సంపాదనతో నిర్మాణ సంస్థల్ని స్థాపించి నిర్మాతలుగా ఎదిగే ఆలోచనే వాళ్లలో ఎక్కువగా కనిపిస్తుంది. కానీ ఈ బిజినెస్ మ్యాన్ వాళ్లకి భిన్నం. సంపాదన కాదు..నటనపై ఆసక్తి.. ఫేం కోసం ఏకంగా ముఖానికి మ్యాకప్ వేసుకుని హీరోగా ఎంట్రీ ఇస్తున్నారు.చెన్నైకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త శరవణన్ అరుల్ సినీ రంగ ప్రవేశం చేస్తున్నారు. కోలీవుడ్ లోనే కాదు మలయాళం.. కన్నడ.. తెలుగు.. హిందీ భాషల్లో ఆయన నటించిన చిత్రాన్ని పాన్ ఇండియా వైడ్ గా రిలీజ్ చేయడానికి రెడీ అవుతున్నారు. న్యూ శరవణన్ స్టూడియోస్ ప్రొడక్షన్స్ పేరుతో బ్యానర్ పై స్థాపించి 'ది లెజెండ్' నిర్మాణంతో పాటు.. అందులో ఆయనే హీరోగా నటిస్తున్నారు.ఈ చిత్రానికి జేడీ- జెయర్ అనే ఇద్దరు దర్శకులు పనిచేస్తున్నారు. హారిస్ జైరాజ్ ఈ చిత్రానికి సంగీతం అదించడం విశేషం. ఇప్పటికే రిలీజ్ అయిన ట్రైలర్ కి మంచి స్పందన వస్తుంది. ఇటీవలే ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ చెన్నైలో ని జవహర్ లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో భారీ ఎత్తున జరిగింది. ఈ వేడుకకు భారీ ఎత్తున సెలబ్రిటీలు పాల్గొన్నారు.అందులోనూ అందమైన హీరోయిన్లు పూజా హెగ్డే.. తమన్నా.. శ్రద్ధా శ్రీనాథ్.. రాయ్ లక్ష్మి.. హన్సిక సహామరికొంత మంది భామలు ఈవెంట్ లో భాగమయ్యారు. దాదాపు 10 మంది స్టార్ హీరోయిన్లు హాజరైనట్లు తెలుస్తోంది. ఈవెంట్ గ్రాండ్ సక్సెస్ అయింది..యంగ్ హీరో లో మెరుపు వేగం తొలి సినిమాలోనే కనిపిస్తుంది.మరి భవిష్యత్ ప్లానింగ్ ఎలా ఉందన్నది తెలియాలి. లెజెండ్ లో శరవణన్ సైంటిస్ట్ పాత్ర పోషిస్తున్నాడు. ఆయనతో పాటు ఈ చిత్రంలో నాజర్..ప్రభు.. వివేక్ ..యోగి బాబు తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. జులై 28న చిత్రాన్ని పాన్ ఇండియా వైడ్ రిలీజ్ చేస్తున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున ప్రచారం చేసే అవకాశం ఉంది. చెన్నై..బెంగుళూరు..ముంబైలో మీడియా మీట్ లు ఏర్పాటు చేయనున్నారని తెలుస్తోంది.

# లంబసింగిలో గీతా వారి షూటింగ్ ప్లాన్స్..?

ఓవైపు విలక్షణమైన కథలతో కంటెంట్ ఓరియంటెడ్ సినిమాలు నిర్మిస్తూనే.. మరోవైపు పక్కా కమర్షియల్ చిత్రాలను రూపొందిస్తున్న నిర్మాణ సంస్థ జీఏ2 పిక్చర్స్. ఇటీవల తమ బ్యానర్ లో ప్రొడక్షన్ నెంబర్ 8 చిత్రాన్ని హైదరాబాద్ లో పూజా కార్యక్రమాలతో లాంచ్ చేసిన విషయం తెలిసిందే.ఇందులో శివాని రాజశేఖర్ - శ్రీకాంత్ మేక మరియు రాహుల్ విజయ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. 'జోహార్' 'అర్జున ఫల్గుణ' లాంటి సినిమాలతో విమర్శకుల ప్రశంసలు అందుకున్న తేజ మార్ని దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది.ఇటీవలే సెట్స్ మీదకు వెళ్లిన ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ లో నర్సీపట్నం సమీపంలోని లంబసింగి ప్రాంతంలో ఈ సినిమా షూటింగ్ షెడ్యూల్ ని చిత్ర బృందం ప్లాన్ చేస్తోందని సమాచారం.లంబసింగి అనేది వైజాగ్ పరిసరాల్లోని అందమైన ప్రాంతాల్లో ఒకటి. 'కాశ్మీర్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్' గా పిలుస్తుంటారు. వేసవి కాలం - చలికాలంలో అత్యంత ఎక్కువమంది వీక్షించే ప్రదేశమిది.అలాంటి బ్యూటీఫుల్ లొకేషన్స్ లో జీఏ2 టీమ్ తమ ప్రొడక్షన్ నెం.8 కోసం ఓ షెడ్యూల్ ను ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇది పూర్తిగా కంటెంట్ ప్రధానంగా సాగే సినిమా అని మేకర్స్ ఇది వరకే తెలిపారు.మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో రూపొందుతున్న ఈ సినిమాలో వరలక్ష్మీ శరత్ కుమార్ కీలక పాత్రలో నటిస్తోంది. మురళీ శర్మ - బెనర్జీ - పవన్ తేజ్ కొణిదెల తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్నారు.జీఏ2 పిక్చర్స్ బ్యానర్ పై బన్నీవాసు మరియు విద్య మాధురి సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భాను ప్రతాప్ కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. శక్తికాంత్ కార్తీక్ సంగీతం సమకూరుస్తున్నారు.జగదీష్ చీకటి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. గాంధీ నడికుడికర్ ఆర్ట్ డైరెక్టర్ గా వర్క్ చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ కు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే తెలియజేయనున్నారు.అయితే ఇది మలయాళంలో ఘనవిజయం సాధించిన 'నాయట్టు' చిత్రానికి రీమేక్ అనే టాక్ వినిపిస్తోంది. గతంలో గీతా ఆర్ట్స్2 బ్యానర్ పై ఈ రీమేక్ సినిమాని ప్రారభించిన సంగతి తెలిసిందే. అదే చిత్రాన్ని వేరే టీమ్ తో చేస్తున్నారని అంటున్నారు. త్వరలోనే దీనిపై క్లారిటీ వస్తుందేమో చూడాలి.

# లోకనాయకుడు ఎక్కడ తగ్గట్లేదుగా!

యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ దాదాపు నాలుగేళ్ల విరామం తరువాత ప్రేక్షకుల ముందుకొచ్చారు. ఆయన నటించిన లేటెస్ట్ స్పై యాక్షన్ థ్రిల్లర్ విక్రమ్. లోకేష్ కనగరాజ్ అత్యంత భారీ స్థాయిలో తెరకెక్కించిన ఈ మూవీ దేశ వ్యాప్తంగా ఊహకందని రీతిలో రికార్డు స్థాయి విజయాన్ని సొంతం చేసుకుని రికార్డుల మోత మోగిస్తోంది.మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి ఫహద్ ఫాజిల్ నరేష్ కీలక పాత్రల్లో నటించారు. రాజ్ కమల్ ఇంటర్నేషనల్ బ్యానర్ పై కమల్ నటించి ఈ మూవీని నిర్మించారు.జూన్ 3న వరల్డ్ వైడ్ గా విడుదలైన ఈ మూవీ సంచలనాలు సృష్టిస్తోంది. లోకనాయకుడు కమల్ కెరీర్ లోనే అత్యంత భారీ వసూళ్లని రాబట్టిన సినిమాగా నిలిచింది. స్టార్ హీరో సూర్య బ్లాస్టింగ్ కామియో పాత్రలో నటించిన ఈ మూవీ నిజంగా చెప్పాలంటే కమల్ కు ఆయన ఫ్యాన్స్ కు మెమరబుల్ హిట్ ని అందించింది. నాలుగేళ్ల విరామం తరువాత కమల్ చేసిన ఈ మూవీ ఆయన సత్తాని మరోసారి సినీ ప్రపంచానికి చాటింది. డే వన్ నుంచే ఇండియన్ బాక్సాఫీస్ వద్ద ఈ మూవీ రికార్డులు తిరగరాయడం మొదలు పెట్టింది.విడుదలైన రెండు వారాల్లోనే రూ. 200 కోట్లకు మించి వసూళ్లని రాబట్టి సంచలనం సృష్టించింది. ఇప్పటికే వరల్డ్ వైడ్ 400 కోట్లకు మించి వసూళ్లని రాబట్టింది. తాజాగా మరో రికార్డుని తన ఖాతాలో వేసుకుని రికార్డు సృష్టించింది.ఇదిలా వుంటే తాజాగా ఈ మూవీ ఇండియన్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డ్ ని సెట్ చేసినట్టుగా చెబుతున్నారు. ఇప్పటికే దేశ వ్యాప్తంగా 300 కోట్ల గ్రాస్ ని వసూలు చేసిందని ఈ మూవీ విషయంలో ఇదొక మ్యాజిక్ ఫిగర్ అని చెబుతున్నారు.ఈ సినిమా విజయంతో కమల్ పట్టరాని ఆనందంలో వున్నారు. హిట్టయితే చాలని అనుకున్న ఆయనకు ఈ మూవీ ఊహించని స్థాయిలో కాసుల వర్షం కురిపిస్తూ బ్లాక్ బస్టర్ హిట్ ని అందించడంతో ఇప్పటికీ సెలబ్రేషన్ మోడ్ లోనే వున్నారట. ఈ మూవీ ఫలితంలో దీనికి సీక్వెల్ గా విక్రమ్ 3ని కూడా చేయబోతున్నానని అంతా కలిసి వస్తే ఇందులో తమ్ముడు సూర్యతో కలిసి నటిస్తానని కమల్ స్పష్టం చేయడం తెలిసిందే.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB
SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989